
0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 44 విశాఖపట్నం, 22 నవంబరు 2023 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00



Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.


## విశాఖ ఫిషింగ్ హార్బర్‌ను సందర్శించిన

# జీవీఎల్ బృందం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కేంద్ర మత్స్య శాఖ మంత్రి పురుషోత్తం రూపాలా విశాఖ బోట్ల అగ్ని ప్రమాద దుర్ఘటనపై స్వయంగా పరిశీలించి క్షేత్ర స్థాయి నివేదిక ఇమ్మని కోరిన నేపథ్యంలో బిజెపి ఎంపీ నరసింహారావు విశాఖ ఫిషింగ్ హార్బర్లు జరిగిన అగ్ని ప్రమాద దుర్ఘటనలో బోట్లు తగలబడిన సంఘటనా స్థలాన్ని ఈరోజు సందర్శించి దుర్ఘటన మరియు నష్టంపై పూర్తి నివేదిక తయారు చేయమని, సెంట్రల్ మినిస్టర్ సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ ఫిషరీస్ నాటికల్ అండ్ ఇంజనీరింగ్ ట్రైనింగ్ యూనిట్ అధికారులతో సమావేశమై కోరారు. జరిగినటువంటి నష్టంపై పూర్తిస్థాయి నివేదికను తయారు చేయవలసిందిగా బాధితులకు వీలైనంత ఎక్కువగా లబ్ధి చేకూర్చేలా గల అవకాశాలను పరిశీలించి నివేదిక తయారు చేయవలసినదిగా అధికారులను కోరారు.

CIFNET అధికారులు ఘటనపై జీవీఎల్ తో కూలంకషంగా చర్చించి కేంద్రమంత్రికి జరిగిన నష్టం పంపవలసిన నివేదికలో తాము పొందుపరిచే అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన విషయాలను పూర్తిగా వివరించారు.

ఈ సమావేశంలో సంస్థ డిప్యూటీ డైరెక్టర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఈనెల 23న ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా టి20 ఇంటర్నేషనల్ క్రికెట్ మ్యాచ్

## పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ సూచనలు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈనెల 23న విశాఖ పట్టణం పీఎం పాలెం డాక్టర్ వైయస్సార్ క్రికెట్ స్టేడియం నందు జరుగునున్న ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా టి.20 ఇంటర్నేషనల్ క్రికెట్ మ్యాచ్ సందర్భంగా ప్రజల సౌకర్యం కోసం ఈ క్రింది సూచనలను విశాఖపట్నం ట్రాఫిక్ పోలీసు వారు ఇవ్వడం జరిగినది. మ్యాచ్ రాత్రి 7 గంటల నుండి 11 గంటల వరకు జరుగును.

స్టేడియం కెపాసిటీ 28 వేల కావున మధురవాడ క్రికెట్ స్టేడియంకు 28 వేల మంది వస్తారు అలాగే వారి వాహనాలు కూడా వేల సంఖ్యలో ఉంటాయి. కాబట్టి మ్యాచ్‌తో సంబంధం లేని వాహనదారులు మధురవాడ క్రికెట్ స్టేడియం వైపు ప్రయా ణించకుండా వేరే మార్గాలలో ప్రయాణించమని తెలియ జేయడమైనది.

శ్రీకాకుళం, విజయనగరం, ఆనంద పురం వైపు నుండి వచ్చే బస్సులు, ఇతర కమర్షియల్ వాహనాలు మారికవలస వద్ద ఎడమవైపు తిరిగి జురాంగ్ జంక్షన్ మీదుగా తిమ్మాపురం చేరి కుడివైపు తిరిగి బీచ్ రోడ్డు గుండా ప్రయాణించి ఋషికొండ, సాగర్ నగర్, జోడిగుడ్లపాలెం మీదుగా వెళ్ళవలెను.

శ్రీకాకుళం, విజయనగరం, ఆనంద పురం వైపు నుండి వచ్చే కారులు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు మొదలైనవి కార్ షెడ్ ముందు గల పిఇపిఎస్ఐ కటింగ్

(మిగతా 2లో)

# చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్‌ను సుప్రీంకోర్టులో సవాల్ చేసిన ఏపీ సీఐడీ

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబుకు ఏపీ హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడం తెలిసిందే. ఈ కేసులో చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ ఇవ్వడాన్ని ఏపీ సీఐడీ తాజాగా సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. ఈ మేరకు పిటిషన్ దాఖలు చేసింది. సీమెన్స్, ఫోరెన్సిక్ నివేదికలను హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదని సీఐడీ తన పిటిషన్‌లో పేర్కొంది.

సీఐడీ విభాగం చంద్రబాబును స్కిల్ కేసులో అరెస్ట్ చేయడం తెలిసిందే. 50 రోజులకు పైగా రిమాండ్‌లో ఉన్న ఆయన ఇటీవల మధ్యంతర బెయిల్‌పై బయటికి వచ్చారు. చంద్రబాబు ప్రస్తుతం కంటికి శస్త్రచికిత్స చేయించుకుని హైదరాబాదులోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.

చంద్రబాబు రెగ్యులర్ బెయిల్ పిటిషన్ పై నిన్న వాదనలు విన్న ఏపీ హైకోర్టు తీర్పు వెలువరించింది. మధ్యంతర బెయిల్ షరతులు ఈ నెల 28 వరకే వర్తిస్తాయని, ఆయన మళ్లీ జైలుకు వెళ్లాల్సిన అవసరం లేదని హైకోర్టు స్పష్టం చేసింది.



# ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి: కలెక్టర్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో జగనన్న కాలనీ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా ఏ మల్లికార్జున సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం వివిఎమ్ఆర్డిఏ కార్యాలయం నుండి హౌసింగ్ మరియు వివిఎమ్ఆర్డిఏ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి జిల్లాలోని జగనన్న లేఅవుట్లలో ఇండ్ల నిర్మాణ ప్రగతిపై వెబెక్స్ ద్వారా జివిఎంసి కమీషనర్, ఆర్ బ్ల్యూఎస్ ఎస్‌ఈ, హౌసింగ్ డీఈలు, ఏఈలు, జివిఎంసి జోనల్ కమీషనర్లు, అన్ని మండలాల ఎంపిడిఓలతో సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ కింద ఇళ్ల నిర్మాణం వేగాన్ని పెంచాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమీక్షలో ఇళ్ల నిర్మాణాలు, మౌలిక సదుపాయాలు పై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న లేఅవుట్లలో సకాలంలో ఇళ్ల నిర్మాణం జరిగేలా ప్రణాళికలు చేయాలని సమీక్షలో పాల్గొన్న అధికారులను ఆయన ఆదేశించారు. పని ప్రారంభించిన ప్రతి ఇంటికి బ్యాంక్ అకౌంట్ లు ఓపెన్ చేసి



ఆన్లైన్ లో అప్డేట్ చేయాలన్నారు.ఎప్పటికప్పుడు ఇళ్ల నిర్మాణాల స్టేజి అప్డేషన్ చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక, స్టీల్, సిమెంట్ లను లేఅవుట్లకు ఎప్పటికప్పుడు సరఫరా చేయాలని, లేబర్ సమస్య లేకుండా చూడాలని , సకాలంలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. నిర్మాణాలు పూర్తి చేసిన ఇండ్లకు కరెంట్ అందించాలని, ఆ వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో అప్డేట్ చేయాలని ఈపిడిసిఎల్ ఎస్.ఈని ఆదేశించారు. గ్రామీణ నీటి సరఫరా అధికారులు కాలనీల్లో మంచినీటి కుళాయి సౌకర్యం కల్పించాలని ఆయన తెలిపారు. సోక్ పిట్స్ నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. కాలనీ ముఖ ద్వారా ఆర్చ్‌ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఏజెన్సీలకు తెలిపారు. స్టేజ్ అప్డేట్ ఆన్లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని చెప్పారు. క్షేత్రస్థాయిలో ఇంజనీరింగ్ అధికారులు సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకొని ప్రగతిని ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్డేట్ చేయాలని ఆదేశించారు. సచివాలయ ఎమినిటీస్, ఇంజనీరింగ్ సిబ్బంది ఇండ్ల నిర్మాణం పై ఫోకస్ చేయాలని అన్నారు. పనులను వేగవంతం చేసేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో రెగ్యులర్గా పర్యటించాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ఇంజనీరింగ్ అధికారులు పూర్తి

(మిగతా 2లో)

# విద్యార్థుల అభివృద్దే వర్శిటీకి గౌరవాన్ని తెస్తుంది



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చదువుకునే మీరంతా ఉన్నతంగా ఎదగడమే మీరు విశ్వవిద్యాలయానికి అందించే అతిపెద్ద గౌరవంగా భావిస్తామని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఏయూ ఫార్మకళాశాల విద్యార్థినుల వసతిగృహంలో నిర్వహించిన నాక్ విజయోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి, ప్రగతే విశ్వవిద్యాలయానికి గుర్తింపుని, గౌరవాన్ని తీసుకువస్తాయన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఫార్మ దిగ్గజ సంస్థలకు సిఈఓలుగా, ఫార్మ సంస్థల అధిపతులుగా ఎదగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఏయూ ఫార్మశీ కళాశాల పూర్వ విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా స్థిరపడి, ఏయూ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసారన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్, చీఫ్ వార్డెన్ ఆచార్య ఏ.కె.ఎం పవార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి వేడుకలు జరిపారు.

**ఆర్ట్స్ హాస్టల్స్‌లో అంబరాన్నంటిన సంబరాలు**

ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల హాస్టల్స్ పరిధిలో నాక్ విజయోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. విద్యార్థుల సమక్షంలో నిర్వహించిన వేడుకల్లో వీసీ ఆచార్యప్రసాద రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కేక్ కట్ చేయించారు. నాక్‌లో

(మిగతా 2లో)

# మారుమూల ప్రాంతాల అభివృద్దే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం



**విజయవాడ, (పీఐబీ):** మారుమూల ప్రాంతాల అభివృద్దే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రధాన మంత్రి అదనపు కార్యదర్శి అతీష్ చంద్ర స్పష్టం చేసారు. జిల్లాలో జరుగుతున్న వికసిత సంకల్ప యాత్ర విజవంతంగా జరుగుతోందని సంతృప్తి వ్యక్తం చేసారు. మారు మూల ప్రాంతాల ప్రజలు అధికారుల వద్దకు రాలేక పోయినప్పటికి అధికార యంత్రాంగమే వారి వద్దకు వెళ్లి ప్రజలకు అవసరమైన సేవలు అందించడానికి సిద్ధంగా ఉందని తెలపారు. మంగళవారం వంట్లమామిడి గ్రామంలో ఏర్పాటు చేసిన వికసిత సంకల్ప యాత్ర సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2047 నాటికి దేశం సంపూర్ణ అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో వికసిత సంకల్ప యాత్ర జరుగుతోందన్నారు. ప్రభుత్వ పథకాలు పేదలకు అందాలన్నారు. ఉజ్వల పథకం, వైద్య సేవలు ప్రజలకు అందాలన్నారు. అరోగ్య శ్రీ, సామాజిక పింఛన్లు, పథకాలు అందని వారు వికసిత సంకల్ప యాత్రలో అర్హులైన లబ్దిదారులు పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రెండు వేల గృహాలకు ఒక గ్రామ సచివాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గ్రామ సచివాలయ వ్యవస్థ సేవలు అద్భుతంగా ఉన్నాయని అన్నారు. సచివాలయం వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందాలని సూచించారు.

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఏర్పాటు, జిల్లా భౌగోళిక పరిస్థితులను వివరించారు. జిల్లాలో మూడు ఐటిడిఏ ల ద్వారా గిరిజనులకు సేవలందించడం జరుగుతోందన్నారు. జిల్లాలో 10 లక్షల మంది జనాభా ఉంటే వీరిలో 2.5లక్షల మంది పివిటిజి గిరిజనులున్నారని చెప్పారు.

ఐటిడి ఏ.పి.ఓ,వి. అభిషేక్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు

(మిగతా 2లో)


యోగా చేయండి- ఆరోగ్యంగా ఉండండి

కరోనా అనంతరం చాలామంది ఊపిరితిత్తులు, గుండెకు సంబంధించిన సమస్యలను ఎదుర్కొంటున్నారు. కొంతమంది అకస్మాత్తుగా ప్రాణాలు కూడా విడుస్తున్నారు.


ఈ సమస్యకు యోగా చక్కటి పరిష్కారం సూచిస్తుంది.

క్రమం తప్పకుండా యోగా చేయడం ద్వారా ఊపిరితిత్తులు క్రమమైన శ్రమకులోనై అక్కడ ఉన్నక్రిములు తొలగిపోవడమే కాకుండా రక్తప్రసరణ క్రమబద్ధమై గుండెకు బలం చేకూరుతుంది.

సుమారు 35 ఏళ్లుగా విశాఖనగరంలో వేలాదిమందిని యోగాద్వారా ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దుతున్న

పతంజలి యోగా కేంద్రం సందర్శించండి

పతంజలి యోగా కేంద్రం
చిరునామా : సత్యసాయి ఆర్చి ఎదురుగా, కళ్యాణి మెస్ ప్రక్కన, ఉషోదయ జంక్షన్, ఎంవీపీ కోలని. విశాఖపట్నం.
యోగా గురువులు : శ్రీ ఘట్టి వేద భాస్కరం
సెల్: 9440332250



యోగా టీచర్లుగా శిక్షణ పొందండి
ఆంధ్ర విశ్వవిద్యాలయం ద్వారా సర్టిఫికేట్ పొందండి.

## రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల ఫుట్ బాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి జీవియంసి పరిధిలో గల పుట్‌బాల్ మైదానంలో ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల పుట్‌బాల్ టోర్నమెంట్‌ను మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన అవంతి శ్రీనివాసరావుకి పెరెడ్‌తో ఘన స్వాగతం పలికారు.

**జ్యోతి ప్రజ్వలన చేసి టోర్నమెంట్‌ను ప్రారంభించిన అవంతి**

అనంతరం జాతీయ జెండాను క్రీడా స్ఫూర్తి జెండాను అవంతి చేతులు మీదుగా ఎగురవేయడం జరిగింది.

అనంతరం గాయనీ గాయకులు దేశభక్తి గీతాలు ఆలపించడం జరిగింది.

అనంతరం 13 జిల్లాలు నుంచి వచ్చిన క్రీడాకారులను అవంతి పేరు పేరునా పరిచయం చేసుకున్నారు.

కార్యక్రమాన్ని ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ క్రీడలు అనేవి పలు ప్రాంతాలు మధ్య విభిన్న మనస్తత్వాలు కలిగిన క్రీడాకారులు మధ్య మధ్య మంచి స్నేహ బంధాలను పెంపొందిస్తాయని, ఆటలో గెలుపు ఓటములు సహజం. ఓడిన వారు బాగా లేదు అనే భావన పక్కన పెట్టి ఓటమి రాబోయే గెలుపుకు నాందిగా భావించాలని, అలాగే క్రీడాకారులకు గెలుపు కంటె అతి ప్రాముఖ్యమైనది క్రమశిక్షణ తో కూడిన క్రీడా స్ఫూర్తి ని మైదానం లో కనపడం అనేది మరవకూడదని హితవు పలికారు.ప్రతిభా వంతులైన క్రీడాకారుల్లో ఉన్న నైపుణ్యతను గుర్తించి వారిని పైకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి క్రీడలకు నిధులు మంజూరు చేసి క్రీడలకు పెద్దపీట వేసారని, ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులను విద్యతో పాటు పాఠశాల దశ నుంచే క్రీడల వైపు మక్కువ చూపేలా ప్రోత్సాహించి వారిలో ఉన్న ప్రతిభకు సరైన గుర్తింపు వచ్చేలా చేయాలని,ఈరోజు నేను ప్రాతినిధ్యం వహిస్తున్న భీమిలిలో అంతర్ జిల్లాల పుట్ బాల్ టోర్నమెంట్ జరగడం చాలా సంతోషంగా ఉందని, రాష్ట్ర నలు మూలలు నుంచి వచ్చిన క్రీడాకారులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించి ఎలాంటి లోటు రానీయకుండా చూడాలని ఆర్గనైజేషన్ వారికి ఆదేశాలు జారీ చేస్తూ గెలుపు ఓటములకు అనుగుణంగా క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి ని కనపరచాలని మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో పుట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు యం.వెంకట్రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగేశ్వరరావు, పుట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి చినబాబు, ఫిజికల్ డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

## గాంధీజీ కన్న కలల స్వరాజ్యం ముఖ్యమంత్రి జగన్‌తో సాధ్యమైంది : ఎంపీపీ



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** యలమంచిలి మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం నాడు ఎంపీపీ బోదెపు గోవింద్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో పలు శాఖల అంశాలపై చర్చ జరిగిన అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాదని, గ్రామ ప్రజా ప్రతినిధులంతా సమన్వయంగా పనిచేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న పథకాల గూర్చి గ్రామ ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియపరచాలన్నారు. యలమంచిలి పట్టణ, మండలంలో యువత గంజాయి బారిన పడుతున్నారని గత సమావేశంలోనే ఎస్ ఈ బి అధికారులకి తెలియపరిచామని ఇప్పటికీ ఎన్ని కేసులను పట్టుకున్నారని ప్రశ్నించగా, ఎస్ ఈ బి ఎస్సై గణేష్ మాట్లాడుతూ తాము విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నామని దానితో పాటుగా యువతకు, విద్యార్థులకు తమ తమ కళాశాలల్లో మత్తు పదార్థాలు, గంజాయి వినియోగంపై చట్టపరమైన శిక్షలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. వైస్ ఎంపిపి రాజాన శేషు మాట్లాడుతూ పురుషోత్తపురం గ్రామ పంచాయతీ పరిధిలో నిర్మిస్తున్న ప్రైవేటు పరిశ్రమ భూమి ప్రభుత్వానిదా? కాదా? అని తాశీల్దార్‌ని వివరణ కోరగా గతంలో మండల సర్వేయర్ జిరాయితీ భూమి అని నివేదిక ఇచ్చారని,అక్కడ ఉన్న పంట కాలువ కూడా ప్రైవేటు పంట కాలువ అని దానికి సంబంధించి అనుమతులు ఇరిగేషన్ వాళ్ళు ఇచ్చారని తదితర సమాచారం వారికే తెలుస్తుందన్నారు.కార్యక్రమంలో జెడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి రాము,ఎమ్మార్వో ఎస్.రాణి అమ్మాజీ, ఎంపిడిఓ అప్పలనాయుడు, ఏవో ప్రసాద్, వైస్ ఎంపిపి లు శేషు, ఉమ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ విభాగాల గ్రామ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## జన జాతీయ గౌరవ దివాస్ వారోత్సవాల సందర్భంగా ప్రధానమంత్రి ఉజ్వల యోజన ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమం



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం సీతాపురం గ్రామంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా ఉచిత ఇండియా గ్యాస్ ఈరోజు సీతాపురం గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు అధ్యక్షతన వంశి ఇండియా గ్యాస్ ఉచిత గ్యాస్ కనెక్షన్‌ను బిజెపి నాయకులు నోముల రామారావు పాయం వెంకయ్య చింత దుర్గా రావు వారి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి నోముల రామారావు జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య మాట్లాడుతూ దేశంలోనే నరేంద్ర మోడీ మహిళలకు పెద్దపీట వేసినారు ప్రతి ఆడబిడ్డకు వంట గ్యాస్ పోయి ఇస్తున్నారు పది కోట్ల మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్స్ దేశం మొత్తం మీద ఇవ్వడం జరిగింది నరేంద్ర మోడీ దేశ మహిళలకు అన్ని రంగాలలో ముందడుగు ఉంచాలని నరేంద్ర మోడీ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు ఉచిత గ్యాస్ కాకుండా ప్రతి ఆడ కూతురుకు మరుగుదొడ్లు అలాగే చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగింది. ఈ రోజున ప్రతి ఒక్క మహిళలకు నరేంద్ర మోడీ చేసే సేవలను అందరికి అందే విధంగా చూడాలని మరి ఒక దృఢమైన సకల్పంతో వారు ఈ కార్యక్రమాన్ని చేయడం జరుగుతున్నది. ఏది ఏమైనా ఆనాడు వాజపేయి మన దేశ ప్రదానిగా ఉన్నప్పుడు నిరుపేదలైనటు వంటి మహిళలలకు అందరికీ కూడా ఎటువంటి లోన్ సదుపాయం లేకుండా ఉండటం గమనించి వారికి డ్వాక్రా మహిళలుగా గ్రూపులు తయారుచేసి రుణాలు ఇప్పించడం కూడా జరిగింది కావున ఈనాడు దేశం అభివృద్ధి చెందాలంటే నరేంద్ర మోడీ ఒక దృఢమైన సంకల్పంతో మహిళలు బాగుంటేనె దేశం బాగుంటుంది అని మన ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మహిళలకు అనేక సంక్షేమ ఫలాలు అందుతున్నాయని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సింతా దుర్గారావు, మహిళా మోర్చా శాంతకుమారి, మండల ప్రధాన కార్యదర్శి గుండుపూర్ రమేష్, మండల కార్యదర్శి బియ్యన వెంకట సాయి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

| | |
|---|---|
| పంచాంగం | బుధవారం 22-11-2023<br>శోభకృత్ నామ సంవత్సరము<br>దక్షిణాయణం శరదృతువు<br>కార్తీక మాసం |
| తిథి | : శు. దశమి రా. 10.39 |
| నక్షత్రం | : పూర్వాభాద్ర రా. 07.18 |
| వర్జ్యం | : తె. 04.08 ల 05.38 |

## మంగళపురం ఆనకట్టకు ఎంపీ శంకుస్థాపన



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం నియోజకవర్గ పరిధిలో బుచ్చయ్యపేట మండలం మంగళాపురం గ్రామం లో 40 లక్షల ఎంపీ నిధులతో నిర్మించనున్న మంగళాపురం రిజర్వాయర్ ఆనకట్టుకి మంగళవారం అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు బిసెట్టి వెంకట సత్యవతి, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ మంగళవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మాడుగుల చోడవరం పరిధిలోగల ఐదు గ్రామాలలో 1000 ఎకరాలకు ఈ ఆనకట్ట ద్వారా సాగునీరు లభించగలదని చెప్పారు.

## ఆర్.భీమవరంలో త్రాగునీటి బోరు ఏర్పాటు



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** పాడి రైతుల సంక్షేమానికి విశాఖ డెయిరీ అధిక ప్రాధాన్యత ఇస్తుందని డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యన్నారాయణ అన్నారు. ఈ మేరకు మండలంలోని ఆర్. భీమవరం గ్రామంలో విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనందకుమార్ నిధులతో ఏర్పాటుచేసిన త్రాగునీటి బోరును మంగళవారం స్థానిక నేతలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అమ్మ నాయుడు డైరీ చేసిన సేవలను అభినందించారు. వైస్ ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## వారణాసి ఎక్స్ప్రెస్ ప్రారంభించిన జీవిల్

### పెద్ద సంఖ్యలో బిజెపి శ్రేణులు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉత్తర భారతీయులు, కుల సంఘాల నాయకులు అందరూ హజరవగా హరహర మహాదేవ, జై శ్రీ రామ్ అని నినాదాలు మిన్నంటుతూ ఉండగా తన ప్రయత్నంతో సాధించిన ఉత్తర భారతీయులు, హిందూ సంఘాలవారు, తెలుగువారు ఎంతోకాలంగా కోరుతున్న విశాఖపట్నం వారణాసి ఎక్స్ప్రెస్ రైలుకు ఎంపీ జీవీఎల్ ప్రారంభోత్సవం చేశారు.

విశాఖపట్నం రైల్వే స్టేషన్ 1వ ప్లాట్‌ఫార్మ్‌లో పెట్టబడిన విశాఖపట్నం వారణాసి ఎక్స్ప్రెస్ రైలుకు వేద పండితుల మంత్రోచ్చారణతో జీవీఎల్ పూజాదికాలు నిర్వహించి తెలుగు సాంప్రదాయ పద్ధతిలో గుమ్మడికాయ కొట్టడం ద్వారా ప్రారంభోత్సవం చేశారు.

తమ స్వస్థలాలకు సులువుగా చేరుకునే అవకాశాన్ని ఈ రైలు ద్వారా కల్పించినందుకు మరియు హిందువులందరూ జీవితకాలంలో ఒక్కసారైనా సందర్శించాలని తపించే కాశీ యాత్రకు మార్గాన్ని సుగమం చేసినందుకు అనేకమంది ఉత్తరభారతీయులు, హిందూ సంఘాల వారు, బిజెపి పార్టీ శ్రేణులు వందలాదిగా హాజరై జీవీఎల్‌ను అభినందించారు.

జీవీఎల్ మాట్లాడుతూ విశాఖపట్నం నుంచి వారణాసికి ఎక్స్ప్రెస్ రైలు సాధించగలగడం తన పూర్వజన్మ సుకృతం అని, ఈ రైలు కేటాయించి నందుకు ప్రధాని మోడీ గారికి, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, ఇక విశాఖ వాసులకు, ఉత్తరాంధ్ర వారికీ కాశీ క్షేత్ర సందర్శనం ఆ మహాశివుని దయవలన సులభతరం కానుందని వ్యాఖ్యానించారు.

## డివైడర్ ఎక్కిన ఆటో



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం రైల్వే స్టేషన్ సమీపంలో కాన్వెంట్ జంక్షన్ వద్ద మంగళవారం రోడ్డు ప్రమాదం జరిగింది. మద్యం తాగిన ఆటో డ్రైవర్ మితిమీరిన వేగంతో డివైడర్ మీదకి ఎక్కించాడు. దీంతో పలువురు పాదచారులకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు బాధితులను కేజీహెచ్ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

(మొదటి పేజీ తరువాయిలు)

### ఈనెల 23న ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా టి20 ఇంటర్నేషనల్ క్రికెట్ మ్యాచ్

గుండా మిధులాపురి కాలనీ మీదుగా ఎం వి వి సిటీ వెనుకగా వెళ్లి లా కాలేజీ రోడ్డు మీదగా ఎన్ హెచ్16 చేరుకుని నగరంలోకి వెళ్ళవలెను. లా కాలేజ్ రోడ్డు నుండి పనోరమ హిల్స్ మీదుగా ఋషికొండ మీదుగా నగరంలోకి వెళ్ళవచ్చును.

విశాఖపట్నం నగరంలో నుండి ఆనందపురం, విజయనగరం, శ్రీకాకుళం వైపు వెళ్ళు బస్సులు ఇతర కమర్షియల్ వాహనములు హనుమంతవాక నుండి ఎడమవైపు తిరిగి ఆరిలోవ బి.ఆర్.టి.ఎస్ రోడ్డులో వెళ్లి అడవివరం వద్ద కుడివైపు తిరిగి ఆనందపురం మీదుగా వెళ్ళవలెను.

విశాఖపట్నం నగరంలో నుండి ఆనందపురం, విజయనగరం, శ్రీకాకుళం వైపు వెళ్ళు కార్లు ద్విచక్ర వాహనాలు ఆటోలు మొదలైనవి హనుమంతవాక జంక్షన్ నుండి ఎడమవైపు తిరిగి అడవివరం మీదుగా ఆనందపురం వెళ్ళవచ్చు లేదా హనుమంతవాక జంక్షన్ లేదా విశాఖ వ్యాలీ జంక్షన్ లేదా ఎండాడ జంక్షన్ వద్ద కుడివైపు తిరిగి బీచ్ రోడ్ గుండా తిమ్మాపురం వద్ద ఎడమవైపు తిరిగి మారికవలస వద్ద ఎన్ హెచ్-16 చేరుకోవచ్చును.

**క్రికెట్ మ్యాచ్ చూడడానికి వచ్చు వాహనదారులకు సూచనలు:**

విశాఖపట్నం నగరం నుండి స్టేడియం వైపుకు వచ్చు వి వి ఐ పి విఐపి వాహనదారులు ఎన్.హెచ్-16 స్టేడియం వరకు ప్రయాణించి ఏ గ్రౌండ్, బి గ్రౌండ్ మరియు వి కన్వెన్షన్ గ్రౌండ్లలో వారి వారి పాసు ప్రకారం చేరుకోవలెను.

విశాఖపట్నం వైపు నుండి క్రికెట్ స్టేడియంకు వచ్చు ఇతర టికెట్ హోల్డర్స్ ఎన్ హెచ్-16 లో ప్రయాణించి స్టేడియం వద్ద గల హెూల్డ్‌ఏజ్ హెూం జంక్షన్ వద్ద ఎడమవైపు తిరిగి సాంకేతిక ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్లో పార్కింగ్ చేసుకొనవలెను.

శ్రీకాకుళం, విజయనగరం, ఆనందపురం, గంభీరం, బోయపాలెం, కొమ్మాది వైపు నుండి వచ్చువారు కార్ షెడ్ జంక్షన్ వద్ద కుడివైపు తిరిగి సాంకేతిక కాలేజ్ పార్కింగ్ గ్రౌండ్ చేరవలెను లేదా కార్ షెడ్ జంక్షన్ ముందు గల పిఈపిఎస్‌ఐ కటింగ్ నుండి ఎడమవైపు తిరిగి మిధులాపురి కాలనీ మీదుగా వచ్చి ఎం.వి వి సిటీ డబల్ రోడ్డు, పోలిశెట్టి వేణుగోపాలరావు గ్రౌండ్ లో పార్కింగ్ చేయవలెను.

విశాఖపట్నం నగరం నుండి లేదా భీమిలివైపు నుండి బీచ్ రోడ్డు మీదగా స్టేడియంకు వచ్చు వారు ఐటీ సెజ్ మీదుగా వచ్చి ఎంవివి సిటీ డబల్ రోడ్డు చేరి పార్కింగ్ చేసుకోవలెను.

విశాఖపట్నం నగరం నుండి వచ్చే ఆర్టిసి స్పెషల్ బస్సులు ఎన్ హెచ్ లో రాకుండా బీచ్ రోడ్‌లో వచ్చి ఐటి సెజ్ మీదుగా లా కాలేజీ రోడ్డులో పార్కింగ్ చేయవలెను.

శ్రీకాకుళం, విజయనగరం, ఆనందపురం వైపు నుండి వచ్చే ఆర్టీసీ స్పెషల్ బస్సులు మారికవలస వద్ద ఎడమవైపు తిరిగి తిమ్మాపురం రోడ్డు మీదుగా వచ్చి జురాంగ్ జంక్షన్ వద్ద కుడివైపుకు తిరిగి లా కాలేజ్ వద్దకు చేరుకుని పార్కింగ్ చేయవలెను.

పత్రికా విలేకరులు తమ వాహనాలను తమకు కేటాయించిన గేట్ నెం.10, 11 (శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి వద్ద) పార్కింగ్ స్థలమునకు కార్ షెడ్ మీదుగా చేరుకొని పార్కింగ్ చేసుకోవలేను.

మ్యాచ్ అనంతరం సాంకేతిక కాలేజ్ పార్కింగ్ గ్రౌండ్‌లో పార్కింగ్ చేసుకున్న వాహన దారులు తిరిగి వెళ్ళేటప్పుడు విజేత సూపర్‌మార్కెట్ మరియు కార్‌షెడ్ మీదుగా ప్రయాణించవలెను.

### ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి: కలెక్టర్

స్థాయిలో సహకరించి పనిచేయాలన్నారు.

ఈ వెబెక్స్ సమావేశంలో జివిఎంసి కమీషనర్ సీఎం సాయి కాంత్ వర్మ, హెూసింగ్ పిడి అఖిల, విఎమ్ఆర్డిఏ, బ్యాంకు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థుల అభివృద్దే వర్శిటీకి గౌరవాన్ని తెస్తుంది

సాధించిన అత్యుత్తమ స్కోర్ అందరి భాగస్వామ్యం, సహకారంతో సాకారం అయిందన్నారు. దీని వలన విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. అనంతరం ఆధునీకరించిన మెస్ కిచెన్, భోజన శాలలను విద్యార్థులతో ప్రారంభింపచేసారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహా రావు, ఐఏఎస్ఈ ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీ, అకడమిక్ డీన్ ఆచార్య ఎస్.కిషోర్ బాబు, చీఫ్ వార్డెన్ జి.వీర్రాజు ఆచార్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### మారుమూల ప్రాంతాల అభివృద్దే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

గిరిజనాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆశయాలకనుగుణంగా గిరిజనులకు సేవలందిస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు అందిస్తామని చెప్పారు.

అదనపు సెక్రటరీ ముందుగా వంట్లమామిడి సచివాలయాన్ని సందర్శించారు. సచివాలయం ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకుని సచివాయ వ్యవస్థ అందిస్తున్న సేవలను ప్రశంసించారు. సచివాలయం వద్ద మొక్కను నాటారు. అనంతరం సమావేశం వద్ద వికసిత సంకల్ప యాత్రపై ఐటిడిఏ ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శన, గిరిజన సహకార సంస్థ, డి. ఆర్. డి. ఏ, ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాల్సు సందర్శించారు. అదేవిధంగా వికసిత సంకల్ప యాత్రపై ప్రతిజ్ఞ చేయించారు. పది మంది లబ్దిదారులకు ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్లను, అటవీ హక్కుపత్రాలు, ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన కార్డులు పంపిణీ చేసారు.

ఈ సమావేశంలో గ్రామ వార్డు సచివాలయ విభాగం అదనపు సంచాలకులు భావన, జిల్లా ఎస్పి తుహిన్ సిన్హా, పోర్టు వైస్ చైర్మన్ దురేష్ కుమార్ దూబే, ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి. ఎస్.ప్రభాకర్, ఎం. వేంకటేశ్వరరావు, ఎ ఎ ఓ, శ్రీనివాస కుమార్, డి ఎల్ డి ఓ శాంత కుమారి, ఎంపిడి ఓ నవీన్, వంట్ల మామిడి సర్పంచ్ పాంగి రాంబాబు, ఎంపిటిసి టి. ఈశ్వరరావు, వివిద శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కళాకారుల భవనాన్ని పరిశీలించిన ఎంపీ



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం మండలం వెంకన్నపాలెం గ్రామంలో 20 లక్షల ఎంపీ నిధులతో నిర్మిస్తున్న జిల్లా కళాకారుల సంఘ భవన నిర్మాణ పనులను మంగళవారం సాయంత్రం అనకాపల్లి ఎంపీ డా॥ బిశెట్టి సత్యవతి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సుమారు 15 రోజుల్లో నిర్మాణం పూర్తవుతుందని త్వరలో శాసనసభ్యులు కరణం ధర్మశ్రీతో కలిసి తానూ ప్రారంభిస్తామని తెలిపారు.

# విశాఖ సమాచారమ్

బుధవారం 22-11-2023


## మద్రాసు చెన్నైగా ఎలా మారింది?

శ్రీకాళహస్తిని కేంద్రంగా పాలిస్తున్న దామెర్ల చెన్నమనాయుడి కొడుకులు దామెర్ల వెంకటనాయుడు, అంకనాయుడు. దామెర్ల వెంకటనాయుడు యోధుడు. అంకనాయుడు యోధుడేకాదు గొప్ప సాహితివేత్త. ఉషాపరిణయం అనే గ్రంథం వ్రాశాడు.

ఇందులో ఒక చారిత్రాత్మక విషయాన్ని పొందుపరిచాడు, తన సవతితల్లి (పినతల్లి) కొడుకు తనకు సోదరుడైన అయ్యప్ప ఒక గ్రామాన్ని నిర్మించి తన తండ్రి పేరున చెన్నపట్నమని పేరును పెట్టాడు.

ఈ ప్రాంతంలో మైలాపూర్‌లో వున్న పోర్చుగీసు వారికి పులికాట్ సరస్సు వద్దనున్న డచ్చివారికి నిరంతరంగా కలహాలు జరుగుతుంటే వాటిని నివారించటానికే అయ్యప్ప ఈ కోటను నిర్మించాడు.

కాని చంద్రగిరిని రాజధానిగా పాలిస్తున్న విజయనగర చక్రవర్తి పెదవెంకటరాయల అనుమతితో పైన పెర్కొన్న దామెర్ల వెంకటనాయకుడు బ్రిటిష్ ఈస్టిండియా రాయభారైన ఫ్రాన్సిస్ డే కు 1639 లో మదరాసు ప్రాంతంలో కోట కట్టుకోటానికి అనుమతి ఇవ్వడం జరిగింది. అక్కడ బ్రిటిష్ వారు 1640 మార్చి నెలలో కోట కట్టడం ప్రారంభించారు. అదే సెయింట్ జార్జి ఫోర్ట్. ఈ కోటే మదరాసు ప్రావిన్స్‌కు రాజధాని. చెన్నపట్నం ప్రక్కగా బ్రిటిష్ వారు కోటకట్టారు, క్రమంగా సెయింట్ జార్జిఫోర్ట్, మైలాపూర్, చెన్నపట్నం ఇతర సమీప గ్రామాలు అభివృద్ధి చెంది మదరాసు మహనగరంగా మార్పు చెందింది.

బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ సెయింట్ జార్జ్ ఫోర్ట్ నిర్మించే కాలానికి శ్రీరంగరాయలు విజయనగర ప్రభువు చ శ్రీరంగరాయలు చంద్రగిరి రాజధానిగా పాలిస్తున్నాడు.

మరొక చారిత్రికాంశవాదన ఏమంటే ఫ్రాన్సిస్ డే తూర్పున సముద్రతీరప్రాంతంలో విజయనగర రాజ నుండి కోటను కట్టుకోటానికి అనుమతులు పొందకముందే అక్కడో మత్స్యకార గ్రామముందని దానికి ముదరాస్ అనే వ్యక్తిపేరు మీదుగా ముదరాస అనే పేరుందనే వాదనకూడా బలంగా వుంది.

మత్స్యకారులలో బెస్తలేకాకుండా ముదిరాజులు కూడా వున్నారు. ఈ ముదిరాజులనే ముత్తరాసి, ముతరాస, తెలుగోళ్ళు, తెనుగోల్లు అనేపేర్లు కూడా వున్నాయి. వీరు ఒకపుడు తమిళనాడులో రాచరికం చేసినవారే. కాల క్రమంలో చేపలు పట్టుట వీరి వృత్తిగా మారింది.

ముత్తరాసులనే చేపలు పట్టేకులంవారున్న గ్రామం కాబట్టి దానినే ముదరాసిపాలెం అన్నారు. కోటకట్టుకోవటానికి అనువైన ప్రాంతం కనుకనే అయ్యప్ప ఈప్రాంతంలో లేదా ఈ పాలెనికే ఓ చిన్న దుర్గాన్ని నిర్మించివుండవచ్చు. ఇదే ప్రాంతంలో బ్రిటన్ రాయభారి కోట కట్టుకోవడానికి అనుమతి పొందివుండవచ్చును. సెయింట్ జార్జిఫోర్ట్ నిర్మాణం తరువాత ముదరాసి ప్రాంతం సైనిక, వర్తకవాణిజ్య, సాహిత్యరంగాలలో అభివృద్ధి సాధించి

"ఇంతింతై వటుడింతయై మరియు తానింతై నభోవీధిపై
నంతై తోయద మండలాభ్రమున కల్లంతై ప్రభారాశిపై
నంతై చంద్రుని కంతయై ధ్రువుని పైనంతై మహర్వాటిపై
నంతై సత్య పదోన్నతుండగుచు బ్రహ్మాండాంత సంవర్ధియై"

అన్నచందంగా ఇప్పటికి ఓ గొప్ప నగరంగా తీర్చిదిద్దుకొంది.

17 జూలై 1996లో అధికారపూర్వకంగా మద్రాసు నగరం చెన్నైగా / చెన్నపట్టణంగా రూపుదిద్దుకొంది.

## 2వ జోన్‌లో బహిరంగ వేలం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 2వ జోన్ మధురవాడ పరిధిలో కళ్యాణ మండపములకు తేదీ 27-11-2023 ఉదయం 11.00 గంటలకు మధురవాడ 2వ జోనల్ కార్యాలయం నందు బహిరంగ వేలం నిర్వహించబడుతుందని జోనల్ కమిషనర్ కె.కనకమహాలక్ష్మి పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. రెండవ జోన్ పరిధిలో వున్న కళ్యాణమండపములు బహిరంగ వేలంపాట నిర్వహించబడుతున్నందున, మరిన్ని వివరాలకు కొరకు 2వ జోనల్ కార్యలయములో రూ.300/- లు చెల్లించి సేల్ నోటిపికేషన్ ద్వారా మరిన్ని పూర్తి వివరాలు తెలుసుకొనగలరని జోనల్ కమీషనర్ తెలిపారు.

ఈ వేలం పాటలలో పాల్గొనేవారు పూర్తి వివరాలకు మధురవాడ 2వ జోన్ కార్యాలయం పని దినాలలో పర్యవేక్షకుని సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

## సింహాచలం కొండపై నుంచి దిగువకు మరో ఘాట్ రోడ్డు!



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సింహాచలం దేవస్థానం పైనుంచి కిందకు దిగేందుకు వీలుగా మరో ఘాట్ రోడ్డును నిర్మించేందుకు యంత్రాంగం చర్యలకు ఉపక్రమించింది. పర్వదినాల్లో భక్తుల రాకపోకలు, వాహనాల రద్దీని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఘాటీ రోడ్డు వేసేందుకు సింహాచలం దేవస్థానం అధికారులు రెండు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అలాగే తొలి పావంచ నుంచి కొండపైకి ప్రస్తుతం ఉన్న రహదారిని దశావతారం జంక్షన్ నుంచి 2.5 కి.మి. మేర విస్తరించేందుకు ప్రణాళికలు రచించారు. ఈ మేరకు వాటి సాధ్యాసాధ్యాలపై వివిధ విభాగాల అధికారులతో జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ స్థానిక వీఎంఆర్డీఏ సమావేశ మందిరంలో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న రహదారుల కెపాసిటీ, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని తీసుకోబోయే చర్యల గురించి సుదీర్ఘంగా చర్చించారు. ఆర్ & బి, పోలీసు, దేవస్థానం, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు పాల్గొని వారి సలహాలు, సూచనలు అందజేశారు. భవిష్యత్తు అవసరాలను, ప్రధానంగా గిరి ప్రదక్షిణ, చందనోత్సవం వంటి పర్వదినాల్లో భక్తులు, వాహనాల రాకపోకలను పరిగణనలోకి తీసుకొని చర్యలు తీసుకోవాల్సి ఉందని అభిప్రాయపడ్డారు.

**రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు ఈ విధంగా**

సింహాచలం దేవస్థానం కొండ నుంచి కిందకు దిగేందుకు రెండు ప్రత్యామ్నాయాలను చూపుతూ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

కొండపై ఉన్న టీవీ టవర్ నుంచి బి.ఆర్.టి.ఎస్. రోడ్డులో పాత గోశాల వైపు దిగేలా 6 కి.మీ. మేర ఒక రోడ్డును ప్రతిపాదించారు.

కొండ పైభాగంలోని ఎత్తు రోడ్డు నుంచి 4.5 కి.మీ. మేర బి.ఆర్.టి.ఎస్. రహదారిలో దిగేలా కృష్ణాపురం గోశాల (సూర్యనారాయణ దేవాలయం) వైపు మరొక రహదారిని దేవస్థానం అధికారులు ప్రతిపాదించారు.

తొలిపావంచ నుంచి ప్రస్తుతం ఉన్నరహదారిని దశావతారం జంక్షన్ నుంచి పైవరకు 2.5 కి.మీ. మేర విస్తరించేందుకు ప్రతిపాదన చేశారు.

**మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించండి**

దేవస్థానం ప్రతిపాదించిన ప్రత్యామ్నాయాల్లో అనుకూలమైన మార్గాన్ని చూపేందుకు, అధ్యయనం చేసేందుకు దేవస్థానం, పోలీసు, ఇంజనీరింగ్, ఆర్ & బి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులతో కూడిన కమిటీని నియమిస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కమిటీ అధ్యయనం తర్వాత అనుకూలమైన మార్గంలో రహదారిని నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు రహదారిని ఏర్పాటు చేయటంతో పాటు సింహాచలం దేవస్థానంపై మౌలిక వసతులను కూడా కల్పించాలని, 25 నుంచి 30 సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సమావేశంలో భాగంగా జిల్లా కలెక్టర డా॥ ఎ. మల్లిఖార్జున దేవస్థానం అధికారులను ఆదేశించారు. కొత్తగా నిర్మించబోయే రహదారికి ఆనుకొని కొండపై ఓ ఐదు ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులు కొండపై బస చేసేందుకు అనువుగా అదనపు వసతి గృహాలను నిర్మించాలని, కాటేజీలను అందుబాటు లోకి తీసుకురావాలని చెప్పారు. పబ్లిక్, ప్రయివేటు పార్టనర్ షిప్ విధానంలో దేవస్థానం అవసరాలను తీర్చేలా సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కొండపై ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఈవోను ఆదేశించారు. సుప్రభాత సేవ, ఆరాధన సమయంలో భక్తులు వచ్చేలా ఏర్పాట్లు చేయాలని, అన్ని రకాల సౌకర్యాలతో కూడిన సత్రాలను నిర్మించాలని కలెక్టర్ సూచించారు.

సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, సింహాచలం దేవస్థానం ఈవో శ్రీనివాసమూర్తి, ఈఈ శ్రీనివాస రాజు, డీసీపీ ఆనంద్ రెడ్డి, పలువురు ఏసీపీలు, ఆర్ & బి, ఇతర విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తహీనతను నివారించాలి



**విజయనగరం:** రక్త హీనతను నివారించేందుకు కృషి చేయాలని వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కోరారు. పదిహేను రోజుల్లోగా కౌమార బాలికలందరికీ హిమోగ్లోబిన్ రక్త పరీక్షలను పూర్తి చేసి, హిమోగ్లోబిన్ శాతాన్ని నమోదు చేయాలని, అవసరమైన వారికి మందులను అందించాలని ఆదేశించారు. జగనన్న ఆరోగ్య సురక్ష రిఫరల్ కేసులు, గర్భిణులు, కౌమార బాలికల్లో రక్తహీనత తదితర అంశాలపై వైద్యారోగ్యశాఖ అధికారులు, వైద్యులు, ఎఎన్ఎంలు, ఇతర సిబ్బందితో కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం సమీక్షా సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, ఈ నెలాఖరులోగా జగనన్న ఆరోగ్య సురక్ష రిఫరల్ కేసులన్నిటికీ వైద్యాన్ని అందించాలని ఆదేశించారు. దీనిపై పిహెచ్‌సిల వారీగా సమీక్షించారు. కొన్ని పిహెచ్‌సిల పరిధిలో కనీసం 20 శాతం కేసులకు కూడా వైద్యం అందించకపోవడం పట్ల ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రిఫరల్ కేసుల్లో రోగులను తరలించే బాధ్యత వైద్యాధికారులదేనని స్పష్టం చేశారు. ప్రతీ రోగినీ సమీప సిహెచ్‌సి, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లేదా ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రికి తరలించి, మెరుగైన వైద్యాన్ని అందించాలని ఆదేశించారు. వారి రవాణా ఖర్చులను కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పారు. వైద్యం అందించిన తరువాత ఇకెవైసి నమోదు చేయాలన్నారు. రోగుల్లో భయాన్ని, అవగాహనా లోపాన్ని తొలగించి, వారికి నచ్చజెప్పి, మంచి వైద్యాన్ని అందించాలని చెప్పారు. జిల్లాలో మొత్తం 2,439 రిఫరల్ కేసులు నమోదు చేయగా, ఇప్పటివరకు 569 మందికి మాత్రమే వైద్యం అందిందని, మిగిలినవారికి కూడా మెరుగైన వైద్యాన్ని అందించాలని సూచించారు. జెఏఎస్ రిఫరల్ కేసులకు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రత్యేక వార్డును ఏర్పాటు చేయడమే కాకుండా, వారికి ఇతరత్రా ఏవిధమైన ఇబ్బందులూ రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

జిల్లాలో రక్తహీనత ఎక్కువగా ఉందని, దాని నివారణపై దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా గర్భిణులు, కౌమార బాలికలపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించి, హిమోగ్లోబిన్ పెంచడానికి అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని సూచించారు. ఐరన్, సుక్రోజ్ ఇంజక్షన్ల కోసం గర్భిణులను అవసరమైతే తల్లీబిడ్డా ఎక్స్‌ప్రెస్‌లలో ఆసుపత్రికి తరలించాలని ఆదేశించారు. గర్భిణులకు, బాలికలకు ఇస్తున్న ఐరన్ మాత్రలను వారు వినియోగించే విధంగా పర్యవేక్షించే బాధ్యత, ఆశా, ఏఎన్ఎంలపై ఉందన్నారు. వైద్యారోగ్య శాఖ, విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖల సిబ్బంది పరస్పరం సమన్వయంతో కృషి చేసినప్పుడే జిల్లాలో రక్తహీనత నివారణ సాధ్య పడుతుందని, ఆ దిశగా కృషి చేయాలని కలెక్టర్ కోరారు.

ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.భాస్కరరావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ గౌరీశంకర్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మలీల, జిజిహెచ్ డిప్యుటీ సూపరింటిండెంట్ డాక్టర్ పిఏ రమణి తదితరులు పాల్గొన్నారు.

## ఫిషింగ్ హార్బర్ ప్రమాద బాధితులకు అండగా ఉంటా

విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో అగ్ని ప్రమాదం తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ఈ ప్రమాదంపై పోలీసులు పలు కోణాల్లో విచారిస్తున్నారు. ఫిషింగ్ హార్బర్ ప్రమాదంపై దర్యాప్తు ముమ్మరం చేశారు అధికారులు. ప్రమాద స్థలంలో సాయంత్రం పార్టీ జరిగినట్లు ఆధారాలు సేకరించారు. పార్టీలో ఎవరెవరు పాల్గొన్నారనే దానిపై ఆధారాలు సేకరిస్తున్నారు. మొదట యూట్యూబర్ నానిపై అనుమానాలు వ్యక్తం కాగా ఎలాంటి ఆధారాలు దొరకకపోవడంతో ఇతర కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. క్రికెట్ బెట్టింగ్, గంజాయి మాఫియాలపైనా విచారిస్తున్నారు. అయితే, హార్బర్ సమీపంలోనే పెట్రో నిల్వలు, ఈస్టర్న్ నేవీ, షిప్ బిల్డింగ్ యూనిట్స్, కంటైనర్ కార్పొరేషన్ లాంటి సంస్థలు ఉండడంతో భద్రతపై కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీల నుంచి సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఇప్పటివరకు నిందితులను గుర్తించలేదని రాజకీయ పార్టీలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి.

అయితే, ఫిషింగ్ హార్బర్‌లో భద్రత డొల్లతనంపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. 30కి పైగా సీసీ కెమెరాలు ఉన్నా పవర్ కట్ కారణంగా పనిచేయడం లేదని తేల్చారు. సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో నిందితులను గుర్తించడంలో ఆలస్యమవుతోందని పోలీసులు పేర్కొంటున్నారు. గతంలోనూ హార్బర్ కేంద్రంగా అనేక నేరాలు జరిగినట్లు ఆధారాలు సేకరించారు. ఫిషింగ్ హార్బర్ కేంద్రంగా గతంలో పలు హత్యలు జరిగాయి. జెట్టిల్లో అనేకసార్లు మృతదేహాలు బయటపడ్డాయి. ఇదంతా గంజాయి బ్యాచ్ ఆగడాలంటూ మహిళలు, స్థానికులు పేర్కొంటున్నారు. చీకటి పడితే దోపిడీలు, దొంగతనాలు జరుగుతున్నాయని, భద్రత పెంచాలని అనేకమార్లు అధికారులకు నివేదించామని మత్స్యకార సంఘాలు పేర్కొంటున్నాయి. పోర్టు ఆధీనంలో ఉన్న ఫిషింగ్ హార్బర్ భద్రతను పోర్టు గాలికి వదిలేసిందని ఆరోపిస్తున్నాయి. ప్రభుత్వం పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ వ్యక్తమవుతోంది.

ఈ క్రమంలో ఫిషింగ్ హార్బర్‌లో భద్రతపై ప్రభుత్వం సీరియస్ అయింది. ఘటనపై నిఘా సంస్థల ఆరా నేపథ్యంలో ఇప్పటికే సీపీతో మాట్లాడిన వైవీ సుబ్బారెడ్డి భద్రతను పెంచాలని సూచించారు. విశాఖ ఫిషింగ్ హార్బర్ ప్రమాదంలో 25కోట్ల రూపాయల ఆస్తి నష్టం జరిగిందన్నారు వైవీ సుబ్బారెడ్డి. బాధిత మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. మంటల్లో దగ్ధమైన 36 బోట్లకు 80శాతం మేర పరిహారం అందిస్తామన్నారు. నాలుగైదు రోజుల్లోనే ఈ ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకుంటాని వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది కృషి వల్ల ప్రాణనష్టం జరగలేదని, అధికారుల చర్యల వల్ల పక్కనున్న ఆయిల్ ట్యాంకర్‌కు మంటలు వ్యాపించలేదన్నారు. ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని నాలుగైదు రోజుల్లో పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

**అండగా ఉంటా- పవన్ కల్యాణ్**

విశాఖ షిప్పింగ్ హార్బర్‌లో అగ్ని ప్రమాదంపై పవన్ కళ్యాణ్ స్పందించారు. బాధితులకు అండగా ఉంటానంటూ ప్రకటించారు. విశాఖ షిప్పింగ్ హార్బర్లో నష్టపోయిన బోట్ల యజమానులకు ఆర్థిక సహాయం ఇవ్వాలని నిర్ణయించారు. ఆయా కుటుంబాలకు JSP తరుపున నుండి యాభై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. పవన్ కళ్యాణ్ బాధితులకు స్వయంగా ఆర్థిక సహాయం అందించనున్నారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ సోషల్ మీడియా ప్లాట్ ఫాం ఎక్స్ లో పోస్ట్ చేశారు.

"విశాఖ షిప్పింగ్ హార్బర్‌లో 60కి పైగా బోట్ల దగ్ధం జరిగి నష్టపోయిన బోట్‌ల యజమానులకు వారి కుటుంబాలకు JSP తరుపున నుండి ఏభై వేల రూపాయల ఆర్థిక సహాయం చెయ్యాలని నిర్ణయించుకున్నాను. వచ్చే రెండు మూడు రోజుల్లో నేనే స్వయంగా వచ్చి ఇస్తాను. వారి కుటుంబాలకు జనసేన అండగా ఉంటుంది" అని పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు.

## నేడు యలమంచిలి మండల స్థాయి జగనన్నకి చెబుదాం




**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** యలమంచిలి మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమం నేడు నిర్వహించనున్నట్టు ఎమ్మార్వో ఎస్. రాణి అమ్మాజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యలమంచిలి మండల కార్యాలయంలో మంగళవారం ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మండల స్థాయిలో నిర్వహించేందుకు ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, జాయంట్ కలెక్టర్, అన్ని శాఖల జిల్లా హెచ్‌వోడీలు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది హాజరవుతారు కాబట్టి ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవచ్చన్నారు.

## శారదా నదిలో మునిగి రెండు ఎద్దులు మృతి



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం మండలం లక్కవరం శారదా నదిలో రెండు ఎద్దులు మునిగి మృతి చెందాయి. దీంతో రైతు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. లక్కవరానికి చెందిన అద్దెపల్లి వెంకట రమణ తన ఎద్దులను మంగళవారం మధ్యాహ్నం కడగడానికి శారదా నదికి తీసుకు వెళ్ళాడు. ఆ సమయంలో రెండు ఎద్దులు నీటిలో మునిగిపోయి చనిపోయాయి. రెండు ఎద్దుల విలువ లక్షా 40,000ల రూపాయలని రైతు వాపోయాడు. రానున్న షుగర్ ఫ్యాక్టరీ సీజన్ కోసం ఎద్దులు సిద్ధం చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

## అండర్-19 వరల్డ్ కప్ వేదికను శ్రీలంక నుంచి తరలించిన ఐసీసీ



వరల్డ్ కప్ లో ఘోర వైఫల్యం చెందడంతో శ్రీలంక క్రికెట్ బోర్డును ఆ దేశ క్రీడల మంత్రి రద్దు చేయడం తెలిసిందే. దాంతో, క్రికెట్ బోర్డులో రాజకీయ, ప్రభుత్వ జోక్యం తమ నిబంధనలకు విరుద్ధమంటూ ఐసీసీ శ్రీలంక క్రికెట్ బోర్డును సస్పెండ్ చేసింది.

ఈ నేపథ్యంలో, శ్రీలంకలో జరగాల్సిన అండర్-19 వరల్డ్ కప్ వేదిక మారింది. అండర్-19 వరల్డ్ కప్ ను శ్రీలంక నుంచి దక్షిణాఫ్రికాకు తరలిస్తున్నట్టు ఐసీసీ ఇవాళ ఓ ప్రకటనలో వెల్లడించింది. పురుషుల విభాగంలో 15వ అండర్-19 వరల్డ్ కప్ వచ్చే ఏడాది జనవరిలో దక్షిణాఫ్రికా వేదికగా జరుగుతుందని తెలిపింది.

నేడు ఐసీసీ బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలోనే అండర్-19 వేదిక మార్పు సహా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. క్రికెట్ బోర్డుపై సస్పెన్షన్ ఉన్నప్పటికీ... శ్రీలంక జట్టు అంతర్జాతీయ క్రికెట్లో ద్వైపాక్షిక సిరీస్ లతో పాటు, ఐసీసీ టోర్నీల్లో పాల్గొనవచ్చని ఊరట కలిగించే నిర్ణయాన్ని వెల్లడించింది. అయితే, శ్రీలంక క్రికెట్ బోర్డుకు లభించే నిధులను ఇకపై ఐసీసీ నియంత్రిస్తుంది.

## ఏపీ ఫైబర్ నెట్ కేసు: నిందితుల ఆస్తులు అటాచ్ చేసేందుకు ఏసీబీ కోర్టు అనుమతి



ఏపీ ఫైబర్ నెట్ కేసు విచారణలో నేడు కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏడుగురు నిందితుల ఆస్తులు అటాచ్ చేసేందుకు ఏసీబీ కోర్టు సీఐడీకి అనుమతి ఇచ్చింది. మొత్తం రూ.114 కోట్ల ఆస్తుల అటాచ్‌మెంట్‌కు న్యాయస్థానం సానుకూలంగా స్పందించింది. వేమూరి హరిప్రసాద్, టెరాసాఫ్ట్ ఎండీ తుమ్మల గోపీచంద్, తుమ్మల ప్రమీల, ఇతర కుటుంబ సభ్యుల ఆస్తులను అటాచ్ చేసేందుకు అనుమతి ఇవ్వాలని సీఐడీ తన పిటిషన్ లో పేర్కొంది. నిందితులకు చెందిన ఆస్తులు ఏడు ప్రాంతాల్లో ఉన్నట్టు గుర్తించామని, వాటిని అటాచ్ చేసేలా ఆదేశాలు ఇవ్వాలని సీఐడీ తన పిటిషన్ లో వెల్లడించింది. ఈ పిటిషన్ పై నేడు విచారణ చేపట్టిన ఏసీబీ న్యాయస్థానం అందుకు సమ్మతించింది.

# వర్ధంతి నివాళి

బహుభాషావేత్త, బహుముఖ ప్రజ్ఞాశాలి, పండితుడు శ్రీ పురిపండా అప్పలస్వామి. గిడుగు వారి చిరకాల వాంఛను నిజంచేస్తూ, ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనేట్ సభ్యునిగా ఉన్న రోజుల్లో విశ్వవిద్యాలయాల్లో వాడుకభాషను ఆమోదించేలా తీర్మానం చేయించిన ఘనత ఈ పురిపండా వారిదే. ఈయనలో విశేషతలు ప్రత్యేకతలు ఎన్నో ఉన్నాయి. 1904లో అప్పటి శ్రీకాకుళం జిల్లా సాలూరులో జన్మించి గొప్ప సాహితీవేత్తగా, ఉద్యమాల సారథిగా ఎదిగారు. ఈ క్రమంలో ఎన్నో విజయాలు సాధించారు. తెలుగు, హిందీ, ఆంగ్లం, ఒరియా, బెంగాలీ భాషలు ఈయనకి క్షుణ్ణంగా తెలుసు. అన్ని భాషలలో ధారాళంగా మాట్లాడగలరు, రాయగలరు, సాహిత్య ప్రయోగాలు కూడా చేయగలరు. ఖాదీ, హరిజన ఉద్యమాలు నడిపించారు. అంటరాని వారి ఆలయ ప్రవేశానికి వీరు చేసిన కృషి బహు ప్రశంశనీయం. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, బరంపురంలలో అనేక సాహితీ సభలు నిర్వహించి తెలుగు సాహిత్యానికి మంచి ప్రాచుర్యం కల్పించారు. వాడుక భాషా ప్రచారం తన భుజస్కందాలపై వేసుకున్నారు. శ్రీ పురిపండా అప్పలస్వామి పత్రికారంగంలో ఎనలేని సేవలు చేసారు. శ్రీశ్రీ తొలిరచన ముందుగా తన స్వశక్తి జాతీయ వారపత్రికలో ప్రచురించిన ఘనత కూడా ఈయనదే. ఎందరో కవిపండితుల రచనలు ఈ పత్రికలో ప్రచురించి మంచి ప్రోత్సాహాన్ని అందించారు. ఈ పత్రికలో ఈయన రాసిన సంపాదకీయాలు ఇతర పత్రికా సంపాదకులను సహితం విశేషంగా ఆకట్టుకునేవి. ఉత్తరాంధ్రలో అనేక గ్రంథాలయాలు పురిపండా వారి చలువతో ఏర్పడ్డాయి. కవితా సమితి పేరిట సాహిత్య సంస్థను నెలకొల్పి విశేష సాహితీ సేవ అందించారు. ఈ సంస్థ ద్వారా విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ తో పాటు అనేక మంది ప్రసిద్ధ రచయితలను సన్మానించారు. పరిపండా అప్పలస్వామి అనేక విశిష్ట రచనలు రచించారు. శ్రీపాద వారు సంస్కృత భాషలో రాసిన మహాభారతంలో కొన్ని పర్వాలు తెలుగులోకి అనువదించారు. వీరి రచనలలో చెప్పదగినవి దేవీ భాగవతం, జగద్గురు శంకరాచార్య, పంచమ విలాపం పద్యకృతి, విశ్వకథా వీధి, హంగేరి విప్లవం, పులిపంజా, మహ్మద్ చరిత్ర మొదలైనవి. బెంగాలీ, ఒరియా భాషల్లో వెలువడిన కొన్ని విశిష్ట రచనలను తెలుగులోకి అనువదించారు. శ్రీపాద వారితో వీరికి మంచి స్నేహబంధం కొనసాగింది. శ్రీ పురిపండా వారికి ఎన్నో సాహితీ సంస్థలతో సత్సంబంధాలు ఉండేవి. రచయితలు ఈయన్ని విశేషంగా గౌరవించేవారు. ఎన్నో సన్మానాలు సత్కారాలు అందుకున్నారు. వీరికి విశిష్ట సభ్యత్వం ఇచ్చి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సంస్థ సత్కరించింది. సాహితీ సేవకే ఆఖరి క్షణం వరకు అంకితమయ్యారు. పురిపండా అప్పలస్వామి గారు తన 78వ ఏట స్వల్ప అస్వస్థతకు లోనై 1982 నవంబర్ 18న తుదిశ్వాస విడిచారు. ఈయన మరణం సాహితీరంగానికి తీరని లోటు అని సాహిత్యకారులు భావించారు. 41వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తూ...

**గాదె లక్ష్మీ నరసింహ స్వామి (నాని), విజయనగరం.**
**ఫోన్: 99855 61852.**

# రోడ్లు బాగోలేవని వైసీపీని వద్దనుకోవద్దు



ఏపీ మంత్రి ధర్మాన ప్రసాదరావు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. రోడ్లు బాగోలేవని వచ్చే ఎన్నికల్లో వైసీపీని వద్దనుకోవద్దని ఆయన అన్నారు. రోడ్ల వల్ల జీవన ప్రమాణాలు పెరుగుతాయా? అని ఆయన ప్రశ్నించారు. చెన్నై, కర్నూలు రాష్ట్ర రాజధానులుగా ఉన్నప్పుడు ఉత్తరాంధ్ర ప్రజలు అక్కడకు వెళ్లడానికి రెండు రోజులు పట్టేదని చెప్పారు. విశాఖ కంటే గొప్ప అర్హతలు ఉన్న రాజధాని ఏపీలో లేదని అన్నారు. విశాఖ రాజధాని వల్ల జీవన ప్రమాణాలు పెరుగుతాయని చెప్పారు. దేశంలోని ప్రతి రాష్ట్రంలో విద్యుత్తు, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని, మన కంటే ధరలు తక్కువ ఉన్న రాష్ట్రం ఏదో చెప్పాలని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ చేసిన ఉపయోగం లేని పనులు ఏమిటో టీడీపీ నేతలు చెప్పలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. సామాజిక సాధికార యాత్రలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

## జేమ్స్ వెబ్ టెలిస్కోప్ కంటికి చిక్కిన అరుదైన చిత్రం.. శాస్త్రవేత్తల్లో ఆశ్చర్యం




విశ్వ రహస్యాలను వెలికి తీసేందుకు అమెరికా అంతరిక్ష సంస్థ (నాసా) ప్రయోగించిన జేమ్స్ వెబ్ టెలిస్కోప్ అత్యంత అరుదైన దృశ్యాన్ని ఫొటో తీసింది. మనం ఉంటున్న మిల్కీ వే గెలాక్సీకి హృదయంగా పేరు పడ్డ ప్రదేశాన్ని క్లిక్‌మనిపించింది. సైంటిస్టులు సాగిటేరియస్-సీగా పేరుపెట్టిన ఈ ప్రదేశంలో సుమారు 5 లక్షల నక్షత్రాలు ఉన్నాయి. వీటిలో అధికభాగం, నక్షత్రాలుగా రూపాంతరం చెందే దశలో ఉన్న ప్రొటోస్టార్స్. ఇవి ఒక్కోటీ మన సూర్యుడికంటే సగటున 30 రెట్లు పెద్దవిగా ఉన్నాయని తెలిసింది. మిల్కీవే గెలాక్సీ మధ్యలో భూమికి 300 కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న అతి భారీ కృష్ణ బిలానికి (బ్లాక్ హోల్) సమీపంలో ఈ 'పాలపుంత హృదయం' ఉంది.

ఈ ప్రాంతం గురించి శాస్త్రవేత్తలకు గతంలోనే తెలిసినా తొలిసారిగా ఇది కెమెరా కంటికి చిక్కింది. దీంతో, శాస్త్రవేత్తలో ఆశ్చర్యానందాలు వ్యక్తమవుతున్నాయి. పాలపుంత కేంద్రంగా ఉన్న ఈ ప్రాంతాన్ని అధ్యయనం చేస్తే గెలాక్సీల పుట్టుకకు సంబంధించి మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

# పరిష్కారం చూపండి

## ఏపీ విభజన హామీలపై కేంద్ర హెూంశాఖ సమీక్ష



ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని హామీల అమలుపై కేంద్ర హెూంశాఖ ఢిల్లీలో కీలక సమావేశం నిర్వహిస్తోంది. హెూంశాఖ కార్యదర్శి నేతృత్వంలో ఈ సమావేశం జరుగుతోంది. ఏపీ విభజన జరిగి దాదాపు పదేళ్లు కావస్తున్నా ఇంకా చాలా అంశాలు పెండింగ్‌లోనే ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ గుర్తు చేస్తోంది. ఇదే విషయంపై ఇప్పటికే సీఎం జగన్ పలుమార్లు ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లారు. తాజాగా ఢిల్లీలో నిర్వహిస్తున్న ఈ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారులు హాజరవుతున్నారు. ఏపీ తరపున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలోని అధికారులు హజరయ్యారు. తెలంగాణ నుంచి ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు.

ఢిల్లీలో జరుగుతున్న ఈ సమావేశంలో 13వ షెడ్యూల్‌లో ఉన్న సంస్థలపై ప్రధాన చర్చ జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. మరో వైపు ఢిల్లీలో కీలక సమావేశం జరుగుతున్న సందర్భంలో ఏపీ అభిప్రాయాలు తెలిపేందుకు నిన్న సీఎం జగన్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. హెూంశాఖ సమావేశంలో చెప్పాల్సిన విషయాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. విభజన హామీలు నెరవేర్చే బాధ్యత కేంద్రానిదే అని సీఎం జగన్ స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన సందర్భంగా అప్పులు, అదాయం పంపిణీపై ఏపీ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది.

అయితే, ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి పదేళ్లవుతున్నా ఇంకా పూర్తిస్థాయిలో పరిష్కారం దొరకలేదని, విభజన హామీలు నెరవేర్చే బాధ్యత కేంద్రానిదే అంటూ ఏపీ సర్కారు పేర్కొంటోంది. అప్పులు, ఆదాయ కేటాయింపులపై ఏపీ అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. ఏపీకి అప్పులు 58%, తెలంగాణకు 42%, ఏపీకి ఆదాయం 42% తెలంగాణకు 58%. తమపై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించాలని ఆంధ్రప్రదేశ్ కోరుతున్న తరుణంలో ఈ సమావేశం కీలక కానుంది.

# ప్రజా పాలనలో నూతన సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప నాయకుడు జగనన్న : అవంతి



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం మాజీ మంత్రి భీమిలి నియోజక వర్గం శాసనసభ్యులు అయిన ముత్తం శెట్టి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా సంతపేట వార్డు ప్రెసిడెంట్ జీవి రమణ ఆధ్వర్యంలో జీవియంసి 1వ వార్డు సంతపేటలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

అనంతరం ఈ నాలుగు ఏళ్ళలో వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అమలు, పాలన, చేసిన అభివృద్ధిని అధికారులు అందించిన నివేదిక ద్వారా ప్రజలకు వివరించి రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే విషయంపై అవగాహన కల్పించి, కార్యక్రమం వివరణ తెలిపే బుక్‌లెట్‌లను మహిళలకు అందించారు.

ఈ కార్యక్రమంలో జీవియంసి 1వ వార్డు వైసిపి శ్రేణులు, సచివాలయం కన్వీనర్‌లు గృహసారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల కళ్లల్లో ఆనందం చూడాలంటే మళ్లీ జగనన్న కావాలి : అవంతి



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న 'రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి' అనే కార్యక్రమం మాజీ మంత్రి, భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జీవియంసి 89వ వార్డులో ఘనంగా నిర్వహించారు.

కార్యక్రమంలో భాగంగా అవంతి శ్రీనివాసరావు చేతుల మీదుగా వైసిపి పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది.

అనంతరం 'మా నమ్మకం నీవే జగనన్న' అనే నినాదంతో ఈ నాలుగు ఏళ్ళలో 89వ వార్డులో సంక్షేమ అభివృద్ధి క్రింద అందించిన వివరాలను ఫ్లెక్సీ రూపంలో అవంతి శ్రీనివాసరావు ఆవిష్కరించి రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే విషయం తెలిపే బుక్‌లెట్‌లను మహిళలకు అందించారు.

అనంతరం రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే విషయాలను ప్రజలకు అవంతి వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జీవియంసి 89వ వార్డు వైసిపి శ్రేణులు సచివాలయం కన్వీనర్‌లు గృహ సారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు అండగా ప్రభుత్వం- జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు



**విజయనగరం:** మత్స్యకారులకు భరోసా నిస్తూ ఎల్లపుడు ప్రభుత్వం అండగా నిలుస్తొం దని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు తెలిపారు. మత్స్య సంపదను పెంచడానికి, మత్స్యకారులకు మత్స్య వ్యాపారాలను సజావుగా చేసుకొని ఆర్థికంగా నిలదొక్కు కోవడానికి అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మత్స్యకారులకు సందేశాన్ని అందించారు. ఈ వీడియో కాన్ఫరెన్సును కలెక్టరేట్ నుండి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు, సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్, రాజాం శాసన సభ్యులు కంబాల జోగులు, మత్స్య శాఖ డిడి నిర్మలా కుమారి, మత్స్యకార సంఘాల ప్రతినిధులు బర్రి చిన్నప్పన్న, ఇతర లబ్దిదారులు తిలకించారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో 32 మంది లబ్దిదారులకు 24 లక్షల విలువైన ద్విచక్ర వాహనాలను అందజేసారు. వీరిలో 6 గురు మహిళా లబ్దిదారులు ఉన్నారు. అదే విధంగా ఎస్.సి వర్గానికి చెందిన ఇద్దరు లబ్దిదారులకు 33,29,798 లక్షల విలువైన రెండు ఫిష్ సీడ్ ట్రాన్స్పోర్ట్ వాహనాలను అందజేశారు. 20 లక్షల విలువైన ఇన్సులేటెడ్ వాహనాన్ని అందించారు. ఈ మొత్తం వాహనాల విలువ 84 లక్షలు కాగా అందులో లబ్దిదారుని వాటాగా 44,60,000 రూపాయలు, ప్రభుత్వ సబ్సిడీగా 39,40, 000 లక్షల రూపాయలను చెల్లించడం జరిగిందన్నారు. వాహనాలను లబ్దిదారులకు జిల్లా పరిషత్ చైర్మన్, జే సి చేతుల మీదుగా అందజేసారు.

అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు మీడియాతో మాట్లాడుతూ మత్స్యకార వృత్తి పైనే ఆధారపడి, మత్స్య వ్యాపారాలు చేసే వారికి ప్రభుత్వం అనేక రకాలుగా ఉపకరణాలను అందించడమే కాకుండా వేట నిషేద సమయంలో ఒక్కో మత్స్యకార కుటుంబానికి 10 వేల రూపాయల చొప్పున ప్రభుత్వం భ్రుతి కల్పిస్తుందని పేర్కొన్నారు. ఫిష్ ఆంధ్ర పేరుతో లైవ్ ఫిష్‌ను వినియోగదారులకు సరసమైన ధరలకు అందించడం ద్వారా ఇటు వినియోగదారునికి, అటు మత్స్యకారునికి లబ్ది జరుగుతోందని తెలిపారు. ఈ నెల 20న విశాఖపట్నంలో జరిగిన బోటు ప్రమాదంలో నష్టపోయిన వారికి 80 శాతం వరకు ప్రభుత్వమే ఇన్సురెన్సును భరిస్తోందని తెలిపారు. మత్స్యకారులకు మెరుగైన జీవనోపాధి, భద్రతకు భరోసానివ్వడమే కాకుండా మత్స్య రంగంలో ఎదుర్కొంటున్న సమస్యలను కూడా పరిష్కరిస్తూ ఆదుకోవడం జరుగుతుందన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ

# నవంబరు 27, 28న విజయవాడలో మహా ధర్నా



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దేశవ్యాప్త కార్మిక, ఉద్యోగ, రైతు సంఘాల పిలుపు మేరకు విజయవాడలో నవంబరులో 27, 28 తేదీల్లో జరిగే కార్మిక, రైతు మహాధర్నాకు విశాఖ జిల్లా నుండి వేలాదిగా కదిలి రావాలని సిఐటియు ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి. కుమార్, జగదాంబ సిఐటియు ఆఫీస్ ప్రెస్‌మీట్ ద్వారా విశాఖ ప్రజలను కోరారు. కార్మికులకు, రైతులకు, ప్రజలకు, దేశానికి వ్యతిరేకమైన వినాశకర కార్పొరేట్ అనుకూల విధానాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దూకుడుగా అమలు చేస్తోందని. ఇటువంటి ప్రభుత్వాన్ని అధికారం నుండి దింపటమే మార్గమని, కొత్తగా కేంద్రంలో, రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చే ప్రభుత్వాలు ఈ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అమలు చేయడానికి భయపడే స్థాయిలో కార్మిక, రైతు ఐక్య పోరాటాలు పెరగాలన్నారు. ఈ దిశలో విజయవాడ మహాధర్నాలో పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

పోరాటాలకు తలొగ్గి రైతు వ్యతిరేక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసింది. ఆ సందర్భంలో కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని, విద్యుత్ ప్రైవేటీకరణ బిల్లును వెనక్కి తీసుకుంటామని చేసిన వాగ్దానాలను నెరవేర్చలేదన్నారు. పెరుగుతున్న నిరుద్యోగం, ఉద్యోగాలు కోల్పోవటం, అధిక ధరల సమస్యలను కార్మికులు ఎదుర్కొంటున్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను లేబరు కోడ్‌ల రూపంలో కాలరాస్తోందని, పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచుతామని ప్రకటిస్తున్నాయి. సామాన్యుల మీద భారలు మోపి, పెట్టుబడు దారులు బ్యాంకులకు బకాయివున్న 15లక్షల కోట్ల రూపాయాలు మోడీ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు.

కార్మిక కోర్కెల పరిష్కారం కోసం ప్రతి సంవత్సరం కనీసం ఒకసారి జరగాల్సిన త్రైపాక్షిక భారత కార్మిక మహాసభను మోడీ ప్రభుత్వం 2015 నుండి జరపటం లేదని పరిశ్రమలకు, సంస్థలకు తనిఖీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిలిపివేశాయని, కార్మికుల ప్రాణాలను, భద్రతను, ఆరోగ్యాన్ని పెట్టుబడిదార్ల ప్రయోజనాల కోసం పణంగా పెట్టాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని కోరుతూ పెద్ద ఎత్తున పోరాటాలు జరుగుతున్నాయి. గౌరవ వేతనం, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, నిర్ణీత కాలపరిమితి ఉద్యోగాల పేర్లతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పర్మినెంట్ ఉద్యోగాలు లేకుండా చేస్తున్నాయని, కార్మికులు, ప్రజల తిరుగు బాట్లతో ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించలేని మోడీ ప్రభుత్వం, నగదీకరణ పేరుతో ప్రజల అస్తులైన విద్యుత్, రైల్వేలు, విమానాశ్రయాలు, ఓడరేవులు, జాతీయ రహదారులను లీజుకు కార్పొరేట్లకు ఎటువంటి పెట్టుబడి పెట్టకుండానే ధారదత్తం చేస్తోందన్నారు.

రాష్ట్ర వైసిపి ప్రభుత్వం మోడీ ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాల అడుగులకు మడుగులొత్తుతోందన్నారు. మోడీ ఆదేశాలకు అనుగుణంగా విద్యుత్, సహకార రంగాలను ప్రైవేటీకరిస్తోందని, విద్యుత్తు, ఇంటిపన్నులు, రవాణా చార్జీలను పెంచి కార్మికులపై భారాలు మోపింది. షెడ్యూల్డు ఎంప్లాయిమెంట్ కార్మికుల వేతనాలను సవరించటానికి నిరాకరిస్తోంది. బిల్డింగ్ కార్మికుల సంక్షేమ నిధులను దారి మళ్లించి పథకాలను నిలిపేసింది. కేంద్రంలోని ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న బిజెపి విషపూరిత మతతత్వ విధానాలను విమర్శించటానికి సైతం ప్రభుత్వంలోని వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేన పార్టీలు సిద్ధపడటం లేదన్నారు.

కనీస వేతనం 26,000/- రూ.లు ఇవ్వాలి, 8గంటల పనిదినాన్ని అమలు చేయాలి, ఆశా, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనపథకం, విఓఎ తదితర స్కీం వర్కర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి, పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ మొదలగు నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలి, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, పీస్‌రేట్ విధానాన్ని రద్దు చేయాలి, పర్మినెంట్ ఉపాధి కల్పించాలి, రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర (పెట్టుబడికి 50% కలిపి) ఇవ్వాలి, ఆటో, మోటారు, ముఠా, బిల్డింగ్, తోపుడుబండ్లు మొదలగు అసంఘటిత రంగ కార్మికులకు పిఎఫ్, ఇఎస్.ఐ., ఇన్యూరెన్స్‌తో కూడిన సమగ్ర చట్టం చేయాలి. ఉపాధి రక్షణ కల్పించాలి, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ పద్ధతిని అమలు చేయాలి, ఇపిఎఫ్ పెన్షనర్లకు కనీస పెన్షన్ 9వేల రూపాయలు ఇవ్వాలి, పెంచిన విద్యుత్ చార్జీలను రద్దు చేయాలి. స్మార్ట్ మీటర్స్ పెట్టే ప్రతిపాదన విరమించాలి. ఈ డిమాండ్ సాధనకై నవంబర్ 27, 28 విజయవాడ మహాధర్నాలో కార్మికులు, రైతులు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. విశాఖ స్టీల్‌ప్లాంట్, ప్రభుత్వరంగ సంస్థలు, పరిశ్రమల ప్రైవేటీకరణ ఆపాలి, కార్మికులకు నష్టం చేసే 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అద్యక్షులు కె.ఎం.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పి.వెంకటరెడ్డి, కార్యదర్శి బి.జగన్, కోశాధికారి ఎస్.జ్యోతీశ్వరరావు పాల్గొన్నారు.



## కోలాటం గ్రూపు కు చీరలు పంపిణీ చేసిన అలమండ

పరవాడ, (విశాఖ సమచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పెదముషిడివాడ ఉప సర్పంచ్ అలమండ వెంకటలక్ష్మి తనయుడు సచివాలయం కన్వీనర్ నరేష్ తమ సొంత ఖర్చులతో గండివాణిపాలానికి చెందిన శ్రీ నూకంబిక కోలాటం గ్రూప్‌కు 20 చీరలు అందజేశారు. మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన ఈయన పలువురికి సేవలందిస్తున్నారు. గతంలో కూడా కళాకారుల గ్రూపుకు వస్త్రాలను అందజేశారు. నరేష్ వయసులో చిన్న వాడైనా సేవాగుణంలో ఎంతో గొప్పవాడని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోనేటి నాగేష్, సిరిమల్ల జగదీశ్వరరావు, అలమండ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## "ఆడుదాం ఆంధ్ర" 522 సచివాలయాల్లోని వాలంటీర్లకు శిక్షణ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): "ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమ నిర్వహణలో భాగంగా జిల్లాలో 522 గ్రామ, వార్డు సచివాలయాలలోని వాలంటీర్లకు ఆటల నిర్వహణలో శిక్షణ ఇవ్వడం జరిగిందని జి.ఎస్.డబ్ల్యూ.ఎస్. ప్రత్యేక అధికారి మంజుల వాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల పరిధిలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో నిర్వహించే కబడ్డీ, క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, ఖోఖో క్రీడల పోటీల నిర్వహణకు విధి విధానాలు, అంపైరింగ్ మొదలైన విషయాలపై వ్యాయామ ఉపాధ్యాయులైన పీడీలు, పిఈటిలు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.

# సంపూర్ణ కార్తీక మహాపురాణం

## (నిత్య పారాయణం)



**సంపూర్ణ కార్తీక మహాపురాణము**

**ఎనిమిదవరోజు పారాయణము**

**వశిష్ఠ ఉవాచ:** ఓ జనక నరేంద్రా! కార్తీక మాసములో ఎవరైతే హరి ముందర నాట్యమును చేస్తారో, వాళ్లు శ్రీహరి ముందర నివాసులవుతారు. కార్తీక ద్వాదశి నాడు హరికి దీప మాలార్పణ చేసే వాళ్లు వైకుంఠములో సుఖిస్తారు. కార్తీక మాస శుక్ల పక్ష సాయంకాలాలందు విష్ణువుని అర్చించే వాళ్ళు స్వర్గ నాయకులౌతారు. ఈ నెల రోజులూ నియమముగా విష్ణ్వాలయానికి వెళ్ళి, దైవ దర్శనము చేసుకునే వాళ్లు సాలోక్య మోక్షాన్ని అందుకుంటారు. అలా గుడికి వెళ్లేటప్పుడు వాళ్ళు వేసే ఒక్కొక్క అడుగుకూ ఒక్కొక్క అశ్వమేధ యజ్ఞ ఫలాన్ని పొందుతారు. కార్తీక మాసములో అసలు విష్ణుమూర్తి గుడికి వెళ్ళని వాళ్ళు ఖచ్చితముగా రౌరవ నరకానికో, కాలసూత్ర నరకానికో వెళతారు. కార్తీక శుద్ధ ద్వాదశినాడు చేసే ప్రతి సత్కర్మా అక్షయ పుణ్యాన్నీ, ప్రతి దుష్కర్మా అక్షయ పాపాన్ని కలిగించుతాయి. శుక్ల ద్వాదశినాడు విప్రసహితుడై భక్తియుతుడై గంధ పుష్పాక్షత దీపధూపాజ్యభక్ష్య నివేదనలతో విష్ణువును పూజించే వారి పుణ్యానికి మితి అనేది లేదు. కార్తీక శుద్ధ ద్వాదశినాడు శివాలయములో గాని, కేశవాలయములో గాని లక్ష ద్వీపాలను వెలిగించి సమర్పించే వాళ్లు విమానారూఢులై దేవతల చేత పొగడబడుతూ విష్ణులోకాన్ని చేరి సుఖిస్తారు. కార్తీకము నెల్లాళ్లూ దీపమును పెట్టలేని వాళ్లు ద్వాదశీ, చతుర్దశీ, పూర్ణిమ. ఈ మూడు రోజులైనా దీపమును పెట్టాలి. ఆవు నుండి పాలు పితికేందుకు పట్టేటంత సమయమైనా దైవసన్నిధిలో దీపమును వెలిగించిన వాళ్లు పుణ్యాత్ములే అవుతారు. ఇతరులు పెట్టిన దీపాన్ని ప్రకాశింప చేసిన వాళ్ల పాపాలు ఆ దీపాగ్నిలోనే కాలిపోతాయి. ఇతరులు ఉంచిన దీపము ఆరిపోయినట్లయితే, దానిని పునః వెలిగించేవాడు ఘనమైన పాపాల నుండి తరించి పోతాడు. ఇందుకు ఉదాహరణగా ఒక కథ చెబుతాను విను.

**ఎలుక దివ్య పురుషుడగుట**

సరస్వతీ నదీతీరంలో - అనాదికాలముగా పూజా పునస్కారాలు లేక శిథిలమై పోయిన విష్ణ్వాలయము ఒకటుండేది. కార్తీక స్నానార్థమై సరస్వతీ నదికి వచ్చిన ఒక యతి - ఆ గుడిని చూచి, తన తపోధ్యానాలకు గాను ఆ ఏకాంత ప్రదేశము అనువుగా వుంటుందని భావించి, ఆ గుడిని తుడిచాడు. నీళ్లు చల్లాడు. చేరువ గ్రామానికి వెళ్లి - ప్రత్తి, నూనె, పన్నెండు ప్రమిదలూ తెచ్చి దీపాలను వెలిగించి 'నారాయణార్పణమస్తు' అనుకుని తనలో తాను ధ్యానమును చేసుకోసాగాడు. ఈ యతి ప్రతి రోజూ ఇలా చేస్తుండగా కార్తీక శుద్ధ ద్వాదశి నాటి రాత్రి, బైట ఎక్కడా ఆహారము దొరకకపోవడం వలన ఆకలితో తన కడుపులోనే ఎలుకలు పరుగెడుతున్న ఒక ఎలుక ఆ గుడిలోనికి వచ్చి, ఆహారాన్వేషణలో విష్ణు విగ్రహానికి ప్రదక్షిణముగా తిరిగి, మెల్లగా దీపాల దగ్గరకు చేరినది. అప్పటికే ఒక ప్రమిదలో నూనె అయిపోవడం వలన ఆరిపోయిన వత్తి మాత్రమే వుంది. తడిగా వున్న ఆ వత్తి నుంచి వచ్చే నూనె వాసనకు భ్రమసిన ఎలుక, అదేదో ఆహారముగా భావించి ఆ వత్తిని నోట కరచుకుని ప్రక్కనే వెలుగుతూన్న మరో దీపము వద్దకు వెళ్లి పరిశీలించబోయింది. ఆ పరిశీలనలో అప్పటికే నూనెతో బాగా తడిసి వున్న ఆ ఆరిపోయిన వత్తికొన వెలుగుతూన్న వత్తి అగ్ని సంపరక్కమై వుండడంలో ఎలుక దానిని వదిలివేసినది. అది ప్రమిదలో పడి రెండు వత్తులూ చక్కగా వెలగసాగాయి. రాజా! కార్తీక శుద్ధ ద్వాదశినాడు విష్ణుసన్నిధిలో ఒక యతీంద్రుడు పెట్టిన దీపము ఆరిపోగా, అదే విధముగా ఎలుక వలన పునః ప్రజ్వలితమై తన పూర్వపుణ్యవశాన, ఆ మూషికము ఆ రాత్రి ఆ గుడిలోనే విగతదేహియై దివ్యమైన పురుష శరీరాన్ని పొందడం జరిగింది.

అప్పుడే ధ్యానములో నుండి లేచిన యతి ఆ అపూర్వ పురుషుణ్ణి చూసి, 'ఎవరు నువ్వు? ఇక్కడికి ఎందుకొచ్చావు?' అని అడగడంతో ఆ అద్భుత పురుషుడు - 'ఓ యతీంద్రా! నేనొక ఎలుకను. కేవలం గడ్డిపరకల వంటి ఆహారంతో జీవించేవాడిని. అటు వంటి నాకిప్పుడీ దుర్లభమైన మోక్షము ఏ పుణ్యము వలన వచ్చినదో తెలియడం లేదు. పూర్వజన్మలో నేనెవరిని? ఏ పాపము వలన అలా ఎలుకనయ్యాను? ఏ పుణ్యము వలన ఈ దివ్యదేహమును పొందాను? తపస్సంపన్నుడివైన నువ్వే నన్ను సమాధాన పరచగలవాడివి. దయగలవాడివై వివరించు. నేను నీ శిష్యుణ్ణి' అని అంజలి ఘటించి ప్రార్థించాడు. ఆ యతి తన జ్ఞాన నేత్రముతో సర్వాన్నీ దర్శించి ఇలా చెప్పసాగాడు. తిల సమేతముగా దానిపై నేతితో దీపాన్ని వెలిగించి విష్ణ్వర్పణము చేసి, పునఃగుడిలోకి వెళ్లి పురాణ కాలక్షేపము చేయసాగారు. అంతలోనే వారికి ఛటచ్ఛటారావాలు వినిపించడంతో వెనుదిరిగి స్తంభదీపము వైపు చూశారు. వాళ్లలా చూస్తుండగానే ఆ స్తంభము ఫటఫటరావాలతో నిలువునా పగిలి నేలను పడిపోయింది. అందులో నుంచి ఒక పురుషాకారుడు వెలువడంతో విస్మయచకితులైన ఆ ఋషులు 'ఎవరు నువ్వు? ఇలా స్థాణువుగా ఎందుకు పడి వున్నావు?

నీ కథ ఏమిటో చెప్పు' అని అడిగారు. అందుకు ఆ పురుషుడు ఇలా చెప్పసాగాడు - 'ఓ మునివరేణ్యులారా! నేను గతములో ఒక బ్రాహ్మణుడను అయినా, వేదశాస్త్ర పఠనమును గాని, హరి కథా శ్రవణమును గాని, క్షేత్ర యాత్రాటనలను గాని, చేసి ఎరుగను. అపరిమిత ఐశ్వర్యము వలన బ్రాహ్మణ ధర్మాన్ని వదలి రాజునై పరిపాలన చేస్తూ దుష్టబుద్ధితో ప్రవర్తించేవాడిని. వేద పండితులు, ఆచారవంతులు, పుణ్యాత్ములు, ఉత్తములూ అయిన బ్రాహ్మణులను నీచాసనాలపై కూర్చో నియోగించి, నేను ఉన్నతాసనముపై కూర్చునే వాడిని. ఎవరికీ దాన ధర్మాలు చేసే వాణ్ణి కాదు. తప్పనిసరైనప్పుడు మాత్రం 'ఇంతిస్తాను-అంతిస్తాను' అని వాగ్దానం చేసే వాణ్ణి తప్ప, ద్రవ్యాన్ని మాత్రము ఇచ్చే వాడిని కాను. దేవబ్రాహ్మణ ద్రవ్యాలను స్వంతానికై ఖర్చు చేసుకునే వాడిని. తత్ఫలముగా దేహాంతాన నరకగతుడనై, అనంతరము 52 వేల మార్లు కుక్కగాను, పది వేల సార్లు కాకిగాను, మరో పదివేల పర్యాయాలు తొండగానూ, ఇంకో పది వేల సార్లు విష్ఠాశినైన పురుగుగానూ, కోటి జన్మలు చెట్టుగానూ గత కోటి జన్మలుగా ఇలా మొద్దువలెనూ పరిణమించి కాలమును గడుపుతూన్నాను. ఇంతటి పాపినైన నాకు ఇప్పుడెందుకు విమోచనము కలిగిందో ఈ విశేష పురుషాకృతి ఎలా వచ్చినదో సర్వజ్ఞులైన మీరే చెప్పాలి.

ఆ ఉద్భూత పురుషుని వచనాలను విన్న ఋషుల తమలో మాటగా ఇలా అన్నారు - ఈ కార్తీక వ్రతఫలము యదార్థమైనది సుమా! ఇది ప్రత్యక్ష మోక్షదాయకము. మన కళ్ల ముందరే ఈ కొయ్యకు ముక్తి కలిగినది కదా! అందునా కార్తీక పూర్ణిమనాడు స్తంభదీపమును పెట్టడం సర్వత్రా శుభప్రదము. మనచే పెట్టబడిన దీపము వలన ఈ మొద్దు ముక్తిని పొందినది. మొద్దయినా మ్రాకైనా సరే కార్తీకములో దైవసన్నిధిని దీపాన్ని వహించడము వలన దామోదరుని దయవల్ల మోక్షమును పొందడం తథ్యము' ఇలా చెప్పుకుంటూన్న వారి మాటలను విన్న ఉద్భూత పురుషుడు 'అయ్యలారా! దేహి ఎవరు? జీవి ఎవరు? జీవుడు దేవి చేత ముక్తుడూ - దేవి చేత బద్ధుడూ అవుతున్నాడో, దేనిచేత దేహాలకు ఇంద్రియాలు కలుగుతున్నాయో వివరింపుడు అని ప్రార్థించడముతో, ఆ తాపసులలో వున్న అంగీరసుడనే ముని అతనికి జ్ఞానబోధ చేయసాగాడు.

**ఏవం శ్రీస్కాంద పురాణాంతర్గత కార్తీక మహాత్మ్యే పంచదశ, షోడశాధ్యాయా, (పదిహేను పదహారు అధ్యాయములు)**

**ఎనిమిదవ రోజు (అష్టమదిన) నాటి పారాయణము సమాప్తము**

**తొమ్మిదవరోజు పారాయణము**

**సప్తదశాధ్యాయము**

పూర్వోక్త ఉద్భూత పురుషునికి అంగీరసుడిలా ఉపదేశిస్తున్నాడు. నాయనా! ఒకప్పుడు కైలాసములో పార్వతీదేవికి శివుడు చెప్పిన విషయాలనే నీకిప్పుడు చెప్పబోతున్నాను- శ్రద్ధగా విను.

**ఉద్భూత పురుషునకు అంగీరసుడు చేసిన ఆత్మజ్ఞానబోధ**

**శ్లో॥ కర్మబంధశ్చ ముక్తిశ్చ కార్యంకారణ మేవ చ**
**స్థూలసూక్ష్మం తథా ద్వంద్వ సంబంధో దేహముచ్యతే ॥**

కర్మబంధము, ముక్తికార్యము, కారణము స్థూల సూక్ష్మము, ఈ ద్వంద్వ సంబంధితమే, దేహమనబడుతూంది.

**శ్లో ॥ అత్రబ్రూమ స్సమాధానం కోన్యేజీవస్త్వమేవహి**
**స్వయం పృచ్ఛసిమాంకో2హం బ్రహ్మైవాస్మి న సంశయః ॥**

జీవుడంటే వేరెవరూ కాదు, నీవే అప్పుడు 'నేనెవర్ని?' అని నిన్ను నువ్వే ప్రశ్నించుకుంటే నేనే బ్రహ్మనై వున్నాను. ఇది నిశ్చయము' అనే సమాధానమే వస్తుంది. పురుష ఉవాచ: 'అంగీరసా! నువ్వు చెప్పిన వాక్యార్థ జ్ఞానము నాకు తట్టడం లేదు. నేనే 'బ్రహ్మను' అనుకోవడానికైనా బ్రహ్మ అనే పదార్థమును గురించి తెలిసి వుండాలి గదా! ఆ పదార్థ జ్ఞానము కూడా లేనివాడనైన నాకు మరింత వివరముగా చెప్పమని కోరుతున్నాను.

అంగీరస ఉవాచ: అంతఃకరణానికీ, తద్వ్యాపారాలకీ, బుద్ధికీ సాక్షి - సత్, చిత్

ఆనందరూపీ అయిన పదార్థమే ఆత్మ అని తెలిసికొనుము. దేహము కుండవలె రూపాదినత్ వున్న పిండ శేషమూ ఆకాశాది పంచభూతాల వలన పుట్టినదీ అయిన కారణముగా - ఈ శరీరము ఆత్మేతరమైనదే తప్ప 'ఆత్మ' మాత్రము కాదు. ఇదే విధముగా ఇంద్రియాలుగాని, అగోచరమైన మనస్సుగాని, అస్థిరమైన ప్రాణముగాని - ఇవేవీ కూడా 'ఆత్మ' కాదు అని తెలుసుకో. దేనివలనైతే దేహేంద్రియాదులన్నీ భాసమానాలవుతున్నాయో అదే 'ఆత్మ'గా తెలిసికొని - ఆ 'ఆత్మపదార్థమే నేనై వున్నాను' అనే విచికిత్సను పొందు. ఏ విధంగానైనా అయస్కాంతమణి తాను ఇతరాల చేత - ఆకర్షింపబడకుండా ఇనుమును తానాకర్షిస్తుందో అదే విధంగా తాను నిర్వికారియై బుద్ధ్యాదులను సైతము చలింప చేస్తున్నదే దానిని ఆత్మవాచ్యమైన 'నేను'గా గుర్తించు. దేని సాన్నిధ్యము వలన జడాలైన దేహేంద్రియ మనఃప్రాణులు భాసమానాలౌతున్నాయో అదే జనన మరణ రహితమైన ఆత్మగా భావించు. ఏదైతే నిర్వికారమై - నిద్రాజాగ్రత్ స్వప్నాదులనూ, వాటి ఆద్యంతాలనూ గ్రహిస్తున్నదో అదే నేనుగా స్మరించు. ఘటాన్ని ప్రకాశింప చేసే దీపం ఘటితమైనట్లే దేహేతరమై 'నే'నబడే ఆత్మ చేతనే దేహాదులన్నీ భాసమానాలవుతాయి. సమస్తమూ పట్లా ఏర్పడుతూండే అనూహ, అగోచర ప్రేమైకారమే నేనుగా తెలుసుకో, దేహేంద్రియ మనః ప్రాణాహంకారాల కంటే విభిన్నమైనదీ జనితత్వ అస్తిత్వ వృద్ధిగతత్వ, పరిణామత్వ, క్షీణత్వ, నాశంగతత్వాలనే షడ్వికారాలు లేని దానినే ఆత్మగా అదే నీవుగా ఆ నీవే నేనుగా - నేనే నీవుగా 'త్వమేవాహం'గా భావించు. ఈ విధంగా 'త్వం' (నీవు అనే పదార్థ జ్ఞానాన్ని పొంది, తత్కారణాత్ వ్యాపించే స్వభావము వలన సాక్షాద్విధిముఖంగా తచ్ఛబ్దార్థాన్ని గ్రహించాలి ('తత్' శబ్దానికి 'బ్రహ్మ' అని అర్థము).

**శ్లో॥ అతద్వ్యావృత్తిరూపేణ సాక్షాద్విధి ముఖేన చ**
**వేదాంతానాం ప్రవృత్తిః స్యాత్ ద్విరాచార్య సుభాషితమ్ ॥**

'అతః' శబ్దానికి బ్రహ్మణమైన ప్రపంచమని అర్థం. 'వ్యావృత్తి అంటే ఇది కాదు - ఇదీ కాదు - (నేతి-నంఇతి, నంఇతి ఇదీకాదు) అనుకుంటూ ఒకటొకటిగా ప్రతిదానినీ కొట్టిపారవేయడం - అంటే, ఈ చెయ్యి 'బ్రహ్మ (ఆత్మ)' కాదు. ఈ కాలు 'ఆత్మ (బ్రహ్మ)' కాదు. అనుకుంటూ 'ఇది కాకపోతే మరి 'అది' ఏది? అని ప్రశ్నించుకుంటూ పోగా పోగా మిగిలేదే 'బ్రహ్మ' (ఆత్మ) అని అర్థం. ఇక సాక్షా ద్విధిముఖాత్ అంటే - 'సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ' అనే వాక్యాల ద్వారా సత్యత, జ్ఞానం, ఆనందాలవల్లనే 'ఆత్మ' నరయగలగాలని అర్థము. ఆ 'ఆత్మ' సంసార లక్షణావేష్టితం కాదనీ, సత్యమనీ, దృష్టిగోచరము కాదనీ, చీకటిని ఎరుగనిదనీ లేదా చీకటికి అవతలిదనీ, పోల్చి చెప్పడానికి వీలు లేనంతటి ఆనందమయమనీ, సత్య ప్రజ్ఞాది లక్షణయుతమనీ, పరిపూర్ణమనీ - పూర్వోక్త సాధనల వలన తెలుసుకో. అబ్బాయీ!

దేనినైతే 'సర్వజ్ఞం పరేశం సంపూర్ణ శక్తిమంతం'గా, వేదాలు కీర్తిస్తున్నాయో ఆ బ్రహ్మ 'నేనే'నని గుర్తించు. ఏదీ తెలుసుకుంటే అన్నీ తెలిసిపోతాయో అదే ఆత్మ. అదే నువ్వు. అదే నేను. 'తదనుప్రవిశ్య' ఇత్యాది వాక్యాల చేత జీవాత్మరూపాన జగత్ప్రవేశమూ - ప్రవేశిత జీవులను గురించిన నియంతృత్వము - కర్మ ఫలప్రదత్వమూ - సర్వజీవ కారణ కర్తృత్వమూ దేనికైతే చెప్పబడుతూ వుందో అదో 'బ్రహ్మ'గా తెలుసుకో. 'తతత్వమసి తత్ అంటే బ్రహ్మ, లేదా ఆత్మ త్వం అంటే నువ్వే - అనగా - నువ్వే అనగా పరబ్రహ్మమని అర్థం. ఓ జిజ్ఞాసూ! అద్వయానంద పరమాత్మయే ప్రత్యగాత్మ. ఈ ప్రత్యగాత్మే ఆ పరమాత్మ ఈ ప్రకారమైన తాదాత్మ్యత ఏనాడు సిద్ధిస్తుందో అప్పుడు మాత్రమే 'తత్' శబ్దార్థం తనేననీ, 'త్వం' శబ్దము సాధనమే గాని ఇతరం గాదనీ తేలిపోతుంది. నీకు మరింత స్పష్టముగా అర్థమవడం కోసం చెబుతున్నాను విను. తత్త్వమసి తత్త్వం అసి. ఈ వాక్యానికి అర్థం తాదాత్మ్యము అనే చెప్పాలి. ఇందులో వాక్యార్థాలైన కించిజ్ఞత్వ, సర్వజ్ఞతా విశిష్టులైన జీవేశ్వరులను ప్రక్కనబెట్టి లక్ష్యార్థాలైన ఆత్మలనే గ్రహించినట్లయితే 'తాదాత్మ్యము' సిద్ధిస్తుంది. (ముఖ్యార్థ వేధా శంక కలిగితే లక్షణావృత్తి నాశ్రయించాలి. అందులో 'భాగ లక్షణ' అనే దాని వలన ఇది సాధింపబడుతూ వుంది (ఉదా సో2యం దేవదత్తః ఆత్మసంపన్నః). 'అహం బ్రహ్మ2స్మి' అనే వాక్యార్థబోధ స్థిరపడే వరకూ కూడా శమ దమాది సాధన సంపత్తితో శ్రవణమనదికాలను ఆచరించాలి. ఎప్పుడైతే శ్రుతివల్లనో, గురు కటాక్షము వల్లనో తాదాత్మ్యబోధ స్థిరపడుతుందో, అప్పుడీ వర్తమాన సంసార లంపటము దానికదే పుటుక్కున తెగిపోతుంది. అయినా కొంత కాలము ప్రారబ్ధకర్మ పీడిస్తూనే వుంటుంది. అది కూడా క్షయమవడంతో పునరావృత్తి రహితమైన స్థాయిని చేరతాము. దానినే ముక్తి - మోక్షము అంటారు. అందువల్ల, ముందుగా చిత్తశుద్ధి కోసం కర్మిష్ఠులుగా వుండి, తత్ఫలాన్ని దైవార్పణము చేస్తూండడం వలన - ప్రారబ్ధాన్ననుసరించి ఆ జన్మలోనే గాని, లేదా ప్రారబ్ధ కర్మ ఫలము అధికమైతే మరుజన్మలోనైనా వివిధ మోక్షవిద్యాభ్యాసపరులై, జ్ఞానులై, కర్మబంధాల్ని త్రెంచుకుని ముక్తులవుతారు - 'నాయనా! బంధించేవి ఫలవాంఛిత కర్మలు, ముక్తినిచ్చేవి ఫలపరి త్యాగకర్మలు' అని ఆపాడు అంగీరసుడు.

**సప్తదశాధ్యాయ స్సమాప్తః (పదునేడవ అధ్యాయము)**

**అష్టాదశాధ్యాయము**

అంగీరసుడు చెప్పింది వినిన-ఉద్భూత పురుషుడు కర్మయోగాన్ని గురించి ప్రశ్నించడంతో - **అంగీరసుడిలా చెబుతున్నాడు:** చక్కటి విషయాన్ని అడిగావు. శ్రద్ధగా విను. సుఖ దుఃఖాది ద్వంద్వాలన్నీ దేహానికేగాని, తదతీతమైన ఆత్మకు లేవు. ఎవడైతే ఆత్మానాత్మ సంశయగ్రస్తుడో వాడు మాత్రమే కర్మలను చేసి, తద్వారా చిత్తశుద్ధిని పొందిన వాడై ఆత్మజ్ఞాని కావాలి. దేహధారియైన వాడు తన వర్ణాశ్రమ విద్యుక్తాలయిన స్నానశౌచాదిక కర్మలను తప్పనిసరిగా చేసి తీరాలి.

**శ్లో॥ స్నానేన రహితం కర్మ హస్తిభుక్త కపిత్థవత్**
**ప్రాతః స్నానం ద్విజాతీనాం శాస్త్రం చ శ్రుతిచోదితమ్ ॥**

స్నానము చేయకుండా చేసే ఏ కర్మ ఐనా సరే ఏనుగు తినిన వెలగపండులా నిష్ఫలమే అవుతుంది. అందునా బ్రాహ్మణులకు ప్రాతః స్నానము వేదోక్తమై వుంది.

ప్రతి రోజున ప్రాతః స్నానం చెయ్యలేని వాళ్ల సూర్యసంచారము కల తులా-కార్తీక మకర-మాఘ మేష-వైశాఖాలలోనైనా చెయ్యాలి. జీవితంలో ఈ మూడు మాసాలైనా ప్రాతః స్నానాలు చేసే వాడు సరాసరి వైకుంఠాన్నే పొందుతాడు. చాతుర్మాస్యాది పుణ్యకాలాలలో గాని, చంద్ర సూర్యగ్రహణ పర్వాలలోగాని స్నానము చాలా ప్రధానము. గ్రహణాలలో గ్రహణకాల స్నానమే ముఖ్యము. సర్వకాలముల యందు బ్రాహ్మణులకు పుణ్యకాలాలలో సర్వ ప్రజలకు స్నాన సంధ్యా, జప, హోమ, సూర్యనమస్కారాలు తప్పనిసరిగా చేయవలసి వున్నాయి. స్నానాన్ని వదలిన వాడు రౌరవ నరకగతుడై - పునః కర్మభ్రష్టుడిగా జన్మిస్తాడు. ఓ వివేకవంతుడా! పుణ్యకాలాలన్నింటా సర్వోత్తమమైనదీ కార్తీకమాసము. వేదాన్ని మించిన శాస్త్రము, గంగను మించిన తీర్థము, భార్యతో సమానమైన సుఖము, ధర్మతుల్యమైన స్నేహము, కంటికంటే వెలుగు -లేనట్లుగానే కార్తీక మాసముతో సమానమైన పుణ్యకాలము గాని, కార్తీక దామోదరునికన్నా దైవముగాని లేడని గుర్తించు, కర్మ మర్మాన్ని తెలుసుకుని కార్తీకములో ధర్మాన్ని ఆచరించేవాడు వైకుంఠమును చేరుతాడు. నాయనా! విష్ణువు - లక్ష్మీసమేతుడై, ఆషాడశుక్ల దశమ్యంతంలో పాలసముద్రాన్ని చేరి నిద్రా మిషతో శయనిస్తాడు. పునః హరిబోధినీ అనబడే కార్తీకశుక్ల ద్వాదశినాడు నిదురలేస్తాడు. ఈ నడుమ నాలుగు మాసాలనే చాతుర్మాస్య (వ్రతము) అంటారు. విష్ణువునకు నిద్రాసుఖప్రదమైన ఈ నాలుగు నెలలూ కూడా ఎవరైతే హరి ధ్యానమును, పూజలను చేస్తుంటారో వాళ్ల పుణ్యాలు అనంతమై, విష్ణులోకాన్ని పొందుతారు. ఈ విషయమై ఒక పురాణ రహస్యాన్ని చెబుతాను విను.

ఒకానొక కృతయుగంలో విష్ణువు లక్ష్మీతో సహా వైకుంఠ సింహాసనాన్ని అలంకరించి ఉండగా - నారదుడు అక్కడకు వెళ్లి వారికి మ్రొక్కి - 'హే శ్రీహరీ! భూలోకంలో వేదవిధులు అడుగంటాయి. జ్ఞానులు సైతము గ్రామ్యసుఖాలకు లోనై పోతున్నారు. ప్రజలంతా వికర్ములై వున్నారు. వారెలా విముక్తులవుతారో తెలియక నేను దుఃఖితుడనవుతున్నాను' అని విన్నవించాడు. నారదుని మాటలను విశ్వసించిన నారాయణుడు, సతీసమేతుడై, వృద్ధ బ్రాహ్మణ రూపధారియై తీర్థక్షేత్రాదులలోనూ, బ్రాహ్మణ పరిషత్పట్టణాలలోనూ పర్యటించసాగాడు. కొందరు ఆ దంపతులకు అతిథి సత్కారాలు చేశారు. కొందరు హేళన చేశారు. ఇంకొందరు లక్ష్మీనారాయణ ప్రతిమలను పూజిస్తూ వీళ్లను తిరస్కరించారు. కొందరు అభక్ష్యాలను పాపాచరణులనీ చూచిన శ్రీహరి ప్రజోద్ధరణ చింతనామానసుడై - చతుర్భుజాలతో, కౌస్తుభాది ఆభరణాలతో యథారూపాన్ని పొంది వుండగా జ్ఞాన సిద్ధుడనే ఋషి తన శిష్యగణ సమేతముగా వచ్చి ఆయనని ఆరాధించాడు. అనేక విధాలుగా స్తుతించాడు.

**ఏవం శ్రీస్కాంద పురాణాంతర్గత కార్తీక మహాత్మ్యే సప్తదశ, అష్టాదశాధ్యాయా, (పదిహేడు పద్దెనిమిదీ అధ్యాయములు)**

**తొమ్మిదవ రోజు (నవమి) నాటి పారాయణము సమాప్తము**

## ఆంధ్రప్రదేశ్‌లో కమల వికాసం ఎప్పుడో ........!? అవసరం (రాజకీయ పార్టీల చరిత్ర)



సెల్ : 8522825622 నూకల సూర్యప్రకాష్

(నిన్నటి తరువాయి)

కేంద్రంలోను, రాష్ట్రంలోను వేరువేరు పార్టీలు అధికారంలో ఉన్నట్లయితే కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలనే, రాష్ట్రప్రభుత్వాలు వారి పేర్లు పెట్టుకొని వారి పథకాలుగా ప్రచారం చేసుకొని, రాజకీయ లబ్ధిని పొందుతున్నాయి. కొన్ని సందర్భాలలో మొత్తం ఆ పథకాన్ని వ్యతిరేకించి అమలు చేయకుండా ఆ నిధులను దారిమళ్ళిస్తున్నాయి.

అదేవిధంగా కొన్ని సందర్భాలలో దేశవ్యాప్తంగా అమలు చేయడానికి ఏవైనా రాజ్యాంగసవరణలు చేసినా, చట్టాలు చేసినా, కొన్ని రాష్ట్రప్రభుత్వాలు అమలు చేయకుండా దేశసమగ్రతకు, దేశ అవసరాలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ దేశద్రోహానికి పాల్పడుతున్నాయి.

ఇటువంటి పరిస్థితుల్లో నరేంద్ర మోడీ ప్రధానిగా 2014లో ఎన్నికైన తరువాత భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఎన్నో పథకాలను, చట్టాలను తీసుకొని వచ్చింది. అందులో కొన్నింటిని రాష్ట్రప్రభుత్వాలు పేర్లు మార్చుకొని తమవిగా చెప్పుకుంటే, మరికొన్ని పథకాలు, చట్టాల అమలు చేయడానికి నిరాకరించాయి. దానితో కేంద్రప్రభుత్వం కొన్ని చట్టాలు విషయంలో వెనక్కి తగ్గింది. ఉదాహరణకు రైతు చట్టాలు. అలాగే సి.ఎ.ఎ., ఎన్.ఆర్.సి. చట్టాలు.

నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం 2014లో కేంద్రంలో అధికారాన్ని చేపట్టిన దగ్గరనుండి దేశంలో ఎన్నో విప్లవాత్మకమైన పథకాలకు రూపకల్పన చేసి దేశాన్ని ఆర్థికంగా, సామాజికంగా క్రొత్తపుంతలు తొక్కించింది.

దేశంలో మౌళిక సదుపాయాల కల్పన, పారిశ్రామిక ఉత్పత్తి, రక్షణరంగం, రోడ్ల విస్తరణ, దేశసరిహద్దులలో పటిష్టమైన రవాణా సౌకర్యాలు, నిఘావ్యవస్థల రూపకల్పన చేపట్టింది.

విదేశీ సంబంధాలను మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసి, దౌత్య విజయాలతో ప్రపంచశక్తిగా అవతరించింది.

దేశ రక్షణకు తొలి ప్రాధాన్యతనిస్తూ దేశం సైనికపరంగా స్వయం సమృద్ధిని సాధించింది. అలాగే మన రక్షణ వ్యవస్థను శత్రు దుర్భేద్యంగా మార్చింది.

ఎన్నో సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న ఆర్టికల్ 370 రద్దు, అయోధ్య బాబ్రీమసీద్ రామజన్మభూమి వివాద పరిష్కారం, ముస్లిమ్ మహిళలకు త్రిపుల్ తలాక్ విధానం వల్ల జరుగుతున్న అన్యాయాన్ని పరిష్కరించడానికి దాని రద్దు వంటి సాహసోపేత నిర్ణయాలతో సునాయాసంగా వాటిని పరిష్కరించింది.

దేశ అంతర్గత భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం, తీవ్రవాదం ఏ రూపంలో ఉన్నా వాటిని శక్తివంతంగా ఎదుర్కొంటోంది. మన దేశంలో ఉగ్రవాదాన్ని ప్రోత్సాహిస్తూ, పాకిస్తాన్ తమ దేశంలో ఉగ్రవాదులకు శిక్షణా శిబిరాలను నిర్వహిస్తూండడాన్ని ఉపేక్షించకుండా సర్జికల్ స్ట్రయిక్స్ ద్వారా రెండు సార్లు పాకిస్తాన్ భూభాగంలోకి వెళ్ళి, వాటిని ధ్వంసం చేసి, మన రక్షణ వ్యవస్థ సత్తా చాటింది. దేశవ్యాప్తంగా జి.ఎస్.టి. అమలు, పెద్ద నోట్ల రద్దు, డిజిటల్ చెల్లింపులు దేశ ఆర్థిక ప్రగతిని బలోపేతం చేశాయి.

కరోనా వంటి విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొని అత్యంత వేగంగా వేక్సిన్‌లను అభివృద్ధిచేసి, పేద దేశాలకు, చిన్న దేశాలకు ఉచితంగా ఇచ్చి, ప్రపంచానికి పెద్ద దిక్కుగా నిలిచింది.

సాధారణంగా ప్రజాస్వామ్యంలో ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే రాజకీయ పార్టీలు, అధికార పీఠం ఎక్కిన దగ్గర నుండి వచ్చే ఎన్నికల ఖర్చుల కోసం డబ్బు ఎలా వెనకేసుకోవాలి, ప్రజల్లో తమ పార్టీపై అసంతృప్తి పెరగకుండా ఉండటానికి, వచ్చే ఎన్నికల్లో తిరిగి అధికారం కైవసం చేసుకోవడానికి ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా ఎటువంటి ప్రజాకర్షక సంక్షేమ పథకాలు పెట్టాలి అనే ఆలోచనలోనే ఉంటాయి.

ప్రభుత్వం ఆర్థికంగా దివాళా తీసినా సరే ప్రభుత్వ నియంత్రణలో ఉన్న వస్తువుల రేట్లు పెంచకుండా ప్రజలను ఎలా మెప్పించాలా అని ఆలోచిస్తాయి.

కానీ! మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెట్రోలు మరియు గ్యాస్ సిలెండర్ ధరలను అంతర్జాతీయ మార్కెట్ రేట్లకు అనుగుణంగా ధరలను సవరిస్తూ ప్రభుత్వంపై భారాన్ని తగ్గించింది. గత యు.పి.ఎ. ప్రభుత్వం పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచకుండా దేశానికి లక్షల కోట్ల అప్పు మిగిల్చింది.

అదే విధంగా గత ప్రభుత్వాలు నష్టాలలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థల విషయంలో ఉదాసీనంగా వ్యవహరిస్తూ, కార్మికులకు వ్యతిరేకులం అవుతామనే ఉద్ధేశ్యంతో అలాగే వదిలేసి దేశ సంపదను వృధా చేశాయి.

బి.జె.పి. ప్రభుత్వం నష్టాలలో ఉన్న సంస్థలను మూసివేయకుండా, అందులో పెట్టుబడులను ఉపసంహరించి, సమర్థవంతమైన యాజమాన్యానికి అప్పగించడం ద్వారా జాతి విస్తృత ప్రయోజనాలకోసం, కార్మికుల వ్యతిరేకత అనే సంకుచిత వాదాన్ని ప్రక్కన పెట్టింది.

ఉదాహరణకు విశాఖ ఉక్కు కర్మాగారాన్ని మోడి ఎవరు ప్రైవేటుపరం చేయడానికి అని కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు విమర్శిస్తున్నాయి. ఇక్కడ పెట్టుబడులు ఉపసంహరించి ప్రైవేటైజేషన్ చేస్తున్నది మోడికాదు. ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వం. అదే విధంగా ప్రభుత్వం పెట్టే పెట్టుబడులు, ప్రజల సంక్షేమానికి ఇచ్చే డబ్బు అధికారంలో ఉన్న వ్యక్తిదికాదు, ఆ పార్టీది అంతకన్నా కాదు. అది ప్రజాధనం. ఈ విషయంలో బి.జె.పి. ప్రభుత్వం పూర్తి బాధ్యతాయుతంగా, పారదర్శకతతో వ్యవహరిస్తోంది.

అన్నింటికీ మించి అవినీతి రహితంగా, సుపరిపాలనను, సుస్థిరపరిపాలనను దేశానికి పరిచయం చేసింది.

మోడి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలలో కొన్ని :

1. స్వచ్ఛ భారత్ అభియాన్, 2. మేకిన్ ఇండియా 3. జన్‌ధన్ యోజన, 4. ప్రధాన మంత్రి ముద్రా యోజన, 5. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన, 6. స్మార్ట్‌సిటీ పథకం, 7. సంసద్ ఆదర్శగ్రామ్ యోజన, 8. బేటీ బచావో బేటీ పఢావో 9. రాష్ట్రీయ మహిళా కోష్ (ఆర్.ఎమ్.కె.), 10. స్టార్టప్ ఇండియా, 11. అగ్నిపథ్, 12. మహిళా శక్తి కేంద్రం (ఎమ్.ఎస్.కె), **(మిగతా రేపటి సంచికలో)**

# సామాజిక న్యాయం సీఎం జగన్ వల్లే సాధ్యం-బూడి



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** నియోజకవర్గములో వైసీపీ సామాజిక సాధికారి బస్సు యాత్రలో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన యలమంచిలి పట్టణ వైసిపి కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు అధ్యక్షతన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖా మంత్రి బూడి ముత్యాలనాయుడు,రాష్ట్ర ఐటి శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్, అనకాపల్లి ఎంపీ భీశెట్టి సత్యవతి, జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ పిళ్ళా రమాకుమారిలతో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల ప్రభుత్వమని, సామాన్యుల సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయమని, సామాజిక సాధికారత మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపించి దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను పెద్దన్నలా అభివృద్ధి పథంలో నడిపిస్తు న్నారని వెనుకబడిన వర్గాల ఉన్నత విద్య చదవాలనే మహానేత వైఎస్సార్ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం తెచ్చారు. నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ అంటున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అన్యాయం జరిగిందని, సమాజంలో 80 శాతం ఉన్న అణగారిన వర్గాలకు మేలు చేయాలన్న ఆలోచన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిదేనని, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్, మున్సిపల్, స్థానిక సంస్థల పదవులన్నీ బడుగు బలహీన వర్గాలకే ఇచ్చారు. సంక్షేమ పథకాలను డోర్ డెలివరీ చేస్తున్న ఘనత జగన్ ప్రభుత్వానిదే దక్కిందన్నారు. గత నాలుగున్నరేళ్లలో నియోజకవర్గంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని, ఎన్నికల్లో సీఎం జగన్‌కు ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు. అనంతరం ఆర్టీసి కాంప్లెక్స్ వద్ద గల దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం అచ్యుతాపురంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు యలమంచిలి మున్సిపాలిటీ, మండలంలో పలు వార్డులు, గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ర్యాలీగా బయల్దేరి వెళ్లారు. ఈ సమావేశంలో మాజీ డిసిసిబి ఛైర్మన్ యూ. సుకుమార్ వర్మ, వైసీపీ నియోజకవర్గ పరిశీలకులు రొంగలి జగన్నాథం, వైసీపీ పట్టణ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్యదొర, ఎంపీపీ బోదెపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్లు గుప్తా, నాగేశ్వరరావు, సచివాలయ కన్వీనర్ కర్రి శివ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కార్మిక రైతు మహా ధర్నాను జయప్రదం చేయండి : సిఐటియు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** దేశ వ్యాప్తంగా కార్మిక, రైతు సంఘాల పిలుపుమేరకు ఈనెల 27 ,28 తేదీల్లో విజయవాడ లో జరిగే మహా ధర్నాకు వందలాదిగా కదిలి రావాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్య నారాయణ పిలుపునిచ్చారు. మంగళ వారం పరవాడ సినిమా హాల్ జంక్షన్లో ధర్నా కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులకు, రైతులకు, ప్రజలకు, దేశానికి వ్యతిరేకమైన వినాశకరమైన కార్పొరేట్ అనుకూల విధానాలతో దూకుడుగా అమలు చేస్తుందని మండిపడ్డారు. కేంద్రంలో రాష్ట్రంలో కొత్తగా ఏర్పడబోయే ప్రభుత్వాలు ఈ విధానాలను అనుసరించడానికి భయపడే స్థాయిలో కార్మిక, రైతులు ఐక్య పోరాటాలు పెరగాలని అన్నారు. ఈ దశలో విజయవాడలో జరిగే మహాధర్నాలు రైతులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని గనిశెట్టి కోరారు. రైతుల పోరాటాలకు తలొగ్గి రైతు వ్యతిరేక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేస్తుందని, ఆ సందర్భంలో కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని విద్యుత్ ప్రైవేటీకరణ బిల్లును వెనక్కి తీసుకుంటామని చేసిన వాగ్దానం నెరవేర్చ లేదన్నారు. ధరలను నియంత్రించాలని, ఆహారం, మందులు, వ్యవసాయ ఉపకరణాలపై జీఎస్టి రద్దు చేయాలన్నారు. పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ పై ఎక్సైజ్ పనులు గణనీయంగా తగ్గించాలని డిమాండ్ చేశారు. రైల్వే రాయితీలు పునర్ధరించి ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తృతం చేసి ఆహార భద్రత కల్పించాలన్నారు. కార్మికులకు కనీస వేతనం నెలకు 26000 నిర్ణయించి అమలు చేయాలని గని శెట్టి డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ నిలిపివేయాలి అన్నారు విద్యుత్ సవరణ చట్టం రద్దు చేసి ఉపాధి హామీ పనులను 200 రోజులకు పెంచాలని రోజుకి 600 రూపాయలు వేతనివ్వాలన్నారు. లేబర్ కోడ్స్ ఉప సవరించి స్కీం వర్కర్లకు అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర సామాజిక సంక్షేమం కల్పించాలన్నారు. కార్మిక చట్టాలను పరిశ్రమల్లో సక్రమంగా అమలు చేయాలని స్థానిక నిర్వాసితులకు 75% ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.నాయుడు, బి.శ్రీను, ఆర్ఎస్ నాయుడు, బి సింహాచలం, ఎన్ గురునాధరావు, జి. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# జమిలితో అందరికీ ప్రయోజనమే: కోవింద్



రాయ్‌బరేలి: జమిలి ఎన్నికలు దేశ ప్రయోజనాలతో ముడిపడిన అంశమని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అన్నారు. దేశానికి మేలు చేసే విధంగా అన్ని రాజకీయ పార్టీలు ఒకే దేశం-ఒకే ఎన్నికకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఉత్తర్ ప్రదేశ్‌లోని రాయ్‌బరేలిలో ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఒకే దేశం-ఒకే ఎన్నికకు ఆయన మద్దతు తెలిపారు. ఏ పార్టీకైనా వీటితో ప్రయోజనమేనని అన్నారు. జమిలి ఎన్నికలపై అధ్యయనానికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి రామ్‌నాథ్ కోవింద్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.

"ఒకే దేశం - ఒకే ఎన్నికపై అధ్యయనానికి కేంద్ర ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసి, దానికి నన్ను ఛైర్మన్‌గా నియమించింది. ఈ కమిటీ జమిలి ఎన్నికలు అమలు చేసేందుకు ప్రభుత్వానికి సూచనలు చేస్తుంది. దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరిపి వారి అభిప్రాయాలు, సూచనలు తీసుకున్నాం. ఏదో ఒక సమయంలో అన్ని పార్టీలు జమిలి ఎన్నికలకు మద్దతు తెలిపాయి. ఇది దేశ ప్రయోజనాలతో ముడిపడిన అంశం. దేశ ప్రయోజనాల కోసం అన్ని రాజకీయ పార్టీలు ఒకే దేశం-ఒకే ఎన్నికకు మద్దతు తెలపాలని కోరుతున్నా. జమిలి ఎన్నికల వల్ల ఆదా అయ్యే డబ్బును అభివృద్ధి పనుల కోసం ఖర్చు చేయొచ్చు. దానివల్ల అంతిమంగా ప్రజలకే మేలు జరుగుతుంది" అని రామ్‌నాథ్ కోవింద్ తెలిపారు.

ఒకే దేశం - ఒకే ఎన్నికపై అధ్యయనానికి కేంద్ర ప్రభుత్వం సెప్టెంబరులో కమిటీని ఏర్పాటు చేసింది. దీనికి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తుండగా.. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, లోక్‌సభలో విపక్ష నేత అధిర్ రంజన్ చౌదరి, గులాం నబీ ఆజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ ఛైర్మన్ ఎన్‌కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ సుభాష్ కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారీ సభ్యులుగా ఉన్నారు. ప్రత్యేక ఆహ్వానితుడిగా కేంద్రమంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్, కమిటీ సెక్రెటరీగా కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి నితిన్ చంద్రలకు బాధ్యతలు అప్పగించారు. జమిలి ఎన్నికలు నిర్వహించాల్సి వస్తే ఎదురయ్యే సవాళ్లు, ఈ ఎన్నికల వల్ల ప్రయోజనాలను, ఇతర సాధ్యాసాధ్యాలను ఈ కమిటీ పరిశీలించి నివేదిక ఇవ్వనుంది.

## అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా టాలెంట్ షో

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** లైన్స్ క్లబ్ విశాఖపట్నం మరియు వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ సంయుక్తంగా లైన్స్ క్లబ్ రాంనగర్‌లో విభిన్న ప్రతిభావంతులకు టాలెంట్ షో కార్యక్రమమాన్ని నిర్వహిస్తున్నారు.

రామ్‌నగర్ లైన్స్ క్లబ్‌లో ఈ కార్యక్రమం డిసెంబర్ ఒకటవ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరుగుతుంది. జిల్లాలో వీరికోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న సంస్థలు పిల్లల్ని ప్రోత్సహించి ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు నిర్వహకులు.

విభిన్న ప్రతిభావంతుల నైపుణ్యాలను గుర్తించి, వారి ఆసక్తికి తగ్గట్టుగా ప్రోత్సహించి, తర్ఫీదునిచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చేయాలని తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యాలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 18 సంవత్సరాల లోపు వయసు వరకు పిల్లలు పాల్గొనవచ్చు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి పార్టిసిపేషన్ సర్టిఫికేట్, అదే విధంగా గెలిచిన వారికి బహుమతులు అందజేయబడును.

పాల్గొనేవారు 9392632790, 7893495537 నెంబర్లకు ఫోన్ చేసి లేదా వాట్సాప్ ద్వారా వారి పేర్లు నమోదు చేసుకోవాలి. ఈ కార్యక్రమము కోఆర్డినేటర్లుగా లయన్ ప్రొ. ఎన్.వి.ఎన్. దుర్గాప్రసాదరావు వీసీసీ వ్యవస్థాపకులు డాక్టర్ కొరెడ్ల రమాప్రభ వ్యవహిరిస్తారు.

ఈ కార్యక్రమం నిర్వహణ లయన్స్ క్లబ్ నుంచి లయన్ డి. ప్రసాదు రాజు, వైస్ ప్రెసిడెంట్ మరియు వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ నుంచి కన్వీనర్ కె. సుశీల, వి. ప్రీతి, ఎ. మణి చేస్తారు.

## దేశంలోనే అత్యధిక ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రం తెలంగాణ: నిర్మలా సీతారామన్



**హైదరాబాద్:** తొమ్మిదిన్నరేళ్ల అధికారంలో ఉన్న భారాస తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా భ్రష్టు పట్టించిందని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ విమర్శించారు. కేంద్రప్రభుత్వ అభివృద్ధిని విపక్ష నేతలు సైతం కొనియాడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోనూ అభివృద్ధి జరగాలంటే భాజపాకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం మధురానగర్‌లో భాజపా అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి తరఫున ఆమె ప్రచారం నిర్వహించారు.

తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక లోటును దాచిపెడుతోందని నిర్మలా సీతారామన్ ఆరోపించారు. దేశంలో అత్యధిక ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రంగా తెలంగాణ మారుతోందన్నారు. ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు కేంద్రం కృషి చేస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నాలు చేయడం లేదని విమర్శించారు. "బంగారు తెలంగాణను ఇవాళ అప్పులపాలు చేశారు. ఒక్క ప్రాజెక్టు కూడా సరిగా పూర్తి కాలేదు. ఇచ్చిన హామీలను అమలు చేయలేదు. హైదరాబాద్‌లో ఎప్పట్నుంచో ఉన్న పరిశ్రమలు చూపిస్తున్నారు తప్ప ఇతర జిల్లాల్లో అభివృద్ధి జరగలేదు" అని నిర్మల ఆరోపించారు.

## కన్నుల పండువగా గంగా హారతులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా స్థానిక గవరపాలెంలో ప్రసిద్ధి చెందిన శ్రీ పీలా వారి గౌరీ పరమేశ్వరుల ఆలయం వద్ద కాశీ క్షేత్రంలో జరిగే విధంగా గంగాహారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా శివలింగానికి బుద్ధ శ్రీనివాస రావు దంపతులు, కాండ్రేగుల నాయుడు దంపతులు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు గంగాహారతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షులు కొణతాల రఘునాథ్, శాశ్వత చైర్మన్ భీమర శెట్టి వరాహ నూకరాజు, అధ్యక్షులు బీమరశెట్టి శ్రీనివాసరావు, కార్యదర్శి బుద్ధ బల్లమ్మ నాయుడు, కోశాధికారి భీమరశెట్టి లక్ష్మినారాయణ, శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు మారిశెట్టి జగన్నాథ రావు, జాయింట్ సెక్రెటరీ దాడి రామకృష్ణ, శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, బుద్ధ శ్రీనివాసరావు, కొణతాల కృష్ణ, బుద్ధ శివ, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు అభ్యసన సామర్థ్యాలపై పట్టు ఉండాలి



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలో ప్రతీ ఉపాధ్యాయుడు అభ్యసన సామర్థ్యాలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని స్థానిక మండల విద్యాశాఖాధికారి కె.నరేష్ అన్నారు. మంగళవారం రెండురోజులపాటు నిర్వహించే భాషోపాధ్యాయుల పాఠశాల సముదాయ తరగతులను ఆయన ప్రారంభించారు. హెచ్.ఎమ్.రాణీలలిత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ తరగతులలో ఎమ్.ఈ.వో.నరేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సకాలంలో నిర్దేశిత సిలబస్‌ను పూర్తి చేయాలని, విద్యార్థులలో సామర్థ్యాలను అంచనా వేయడానికి బేస్‌లైన్ టెస్టు నిర్వహించాలన్నారు.అమలవుతున్న సంస్కరణలపై ఎప్పటికప్పుడు అవగాహన కలిగి ఉండాలన్నారు. బోధన, సాధనా పీరియడ్‌లను నిర్వహించాలన్నారు. ప్రతీ విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ చూపాలన్నారు. చదవడం, రాయడంపై దృష్టి సారించాలన్నారు. విద్యార్థులు అభ్యసనంలో ఎదుర్కొంటున్న లోపాలను గుర్తించి తదనుగుణంగా బోధన సాగించాలన్నారు. ఈ తరగతులకు రిసోర్స్ పర్సన్‌గా కె.సత్తిబాబు, వి.రామకృష్ణ వ్యవహరించారు. స్థానిక హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు టి.వి.రమణ, పెదబొడుగల్లం హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, పాయకరావుపేట, నక్కపల్లి మండలాలనుండి 50 మంది భాషోపాధ్యాయులు హాజరయ్యారు సి.ఆర్.పి డి.అప్పారావు ఉన్నారు.

## "వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర" విజయవంతం చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో జరగనున్న వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను విజయవంతం చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి బి దయానిధి అధికారులను ఆదేశించారు. ఈ యాత్రకు సంబంధించి వాహనాలు ఆయా గ్రామాలకు వచ్చే తేదీని ముందుగానే తెలియజేస్తారని, దానిని ఆయా గ్రామాలలో అందరికీ చెప్పాలన్నారు. గ్రామ సచివాలయాల ప్రత్యేక అధికారి మంజుల వాణి మాట్లాడుతూ భారత ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గూర్చి అందరికీ అర్థమయ్యే రీతిలో దృశ్య శ్రవణ ప్రచారం ఉంటుందన్నారు. అలాగే విజయగాథలు, ప్రకృతి వ్యవసాయం, భూములకు సంబంధించిన లక్షణాలు చెబుతారన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, క్విజ్ పోటీలతో పాటు హెల్త్ క్యాంపు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి, డ్వామా పిడి సందీప్, జిల్లాలోని తాసిల్దార్లు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# రెండు నెలలపాటు జిల్లాలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర



**విజయనగరం:** సమాజంలోని వివిధ వర్గాల వారికోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ, అభివృద్ధి పథకాల ప్రయోజనాలను అర్హులైన వారికి చేర్చడమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్యమని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ సంయుక్త కార్యదర్శి రోహిత్ మాథుర్ చెప్పారు. నవంబరు మూడో వారంలో జిల్లాలో యీ యాత్ర ప్రారంభమై రెండు నెలలపాటు జనవరి 26వ తేదీ వరకు జరుగుతుందన్నారు. ఈ యాత్ర నిర్వహణకోసం జిల్లా ప్రభరీ అధికారిగా నియమితులైన కేంద్ర ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయిలో యీ యాత్ర నిర్వహణలో భాగస్వాములైన అధికారుల కమిటీతో సమావేశమయ్యారు. కేంద్ర పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించి వాటిని వినియోగించుకునేలా చైతన్య పరచడం, అర్హులై వుండి యీ పథకాలు పొందలేని వారిని గ్రామాల్లో జరిగే యాత్ర సందర్భంగా గుర్తించి వారికి ఆయా పథకాల ప్రయోజనాలు అందేలా చూడటం కార్యక్రమ ముఖ్యోద్దేశ్యమని చెప్పారు. అర్హులైన వారికి అవసరమైన డాక్యుమెంట్లు లేని పక్షంలో వాటిని సమకూర్చి పథకాలు మంజూరు చేయడంలో అధికారులు, సిబ్బంది చొరవ చూపాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి, జిల్లా యంత్రాంగం నుంచి ఈ యాత్ర నిర్వహణకు పూర్తి సహకారం లభిస్తోందని, అందువల్ల జిల్లా అధికారులంతా ఈ యాత్ర స్ఫూర్తిని అర్థం చేసుకొని క్షేత్రస్థాయిలో విజయవంతం చేసేందుకు చిత్తశుద్ధితో కృషిచేయాలన్నారు. పి.ఎం.ఉజ్వల యోజన పథకం కింద జిల్లాలో ఇంకా అర్హులైన వారు మిగిలి ఉంటే ఈ యాత్రలో భాగంగా వంటగ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయాలని హెచ్.పి.సి.ఎల్. అధికారి శ్రీహర్షను ఆదేశించారు. సంకల్పయాత్రలో భాగంగా జిల్లాలో పెద్ద ఎత్తున ఈ పథకం కింద గ్యాస్ కనెక్షన్లు మంజూరయ్యేలా చొరవ చూపాలన్నారు. జిల్లాలో ఈ యాత్రకు చేసిన ఏర్పాట్లను కేంద్ర ప్రభుత్వ సంయుక్త కార్యదర్శి ఈ కార్యక్రమానికి జిల్లా స్థాయి నోడల్ అధికారి, జెడ్పీ సిఇఓ కె.రాజ్‌కుమార్ ద్వారా తెలుసుకున్నారు.

జిల్లాలో 17 కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు సంబంధించి 34 ప్రభుత్వ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఒక కమిటీని నియమించారని, ఈ కమిటీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో సంకల్పయాత్ర నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్టు జిల్లా నోడల్ అధికారి రాజ్‌కుమార్ వివరించారు. మండలస్థాయిలో ఎంపిడిఓ ఆధ్వర్యంలో ఈ యాత్ర నిర్వహించడం జరుగుతుందని, గ్రామ స్థాయిలోనూ యాత్ర నిర్వహణకు కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. యాత్రలో భాగంగా ప్రచార రథం పర్యటనకు రూప్ మ్యాప్ సిద్ధం చేశామని, ఆయా గ్రామాల్లో పర్యటించే సమయంలో వైద్య శిబిరాలు నిర్వహించడం, వివిధ పథకాల లబ్దిదారులను సమావేశపరచి వారికి ఆయా పథకాలను ఎలా వినియోగించుకొని ప్రయోజనం పొందవచ్చో తెలియజేయడం, ఆయా కేంద్ర పథకాలు పొందలేని అర్హులైన వారు వుంటే వారికి పథకాలను మంజూరు చేయడం వంటి కార్యక్రమాలు చేపడతామన్నారు.

వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, జిల్లా అదనపు ఎస్పీ అస్మా సమావేశంలో పాల్గొన్నారు.

అంతకుముందు కేంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ సంయుక్త కార్యదర్శి కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మితో భేటీ అయ్యారు. జిల్లాలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రకు చేస్తున్న ఏర్పాట్లపై చర్చించారు. ఈ యాత్ర నిర్వహణకోసం ఇప్పటికే జిల్లాలో ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ వివరించారు.

# భవిష్యత్తు గ్రోత్ హబ్‌గా అనకాపల్లి జిల్లా




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉమ్మడి విశాఖ జిల్లా నుండి కొత్త జిల్లాగా ఏర్పడిన అనకాపల్లి జిల్లాలో అభివృద్ధికి అపారమైన వనరులు ఉన్నాయని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి తెలిపారు. విశాఖలో జరిగిన నీతి ఆయోగ్ గ్రోత్ హబ్ ప్రాంతీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. నీతి ఆయోగ్ స్పెషల్ సెక్రటరీ అనా రాయ్, రాష్ట్ర ప్రణాళికా విభాగం సెక్రటరీ గిరిజా శంకర్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాకు ఉన్న అభివృద్ధి అవకాశాలను వివరించారు. అనకాపల్లి జిల్లాలో 72 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉందని, 24 మండలాలతో 4002 చదరపు కి.మీ. ప్రాంతంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 17 లక్షలకు మించి నా జనాభా ఉందని తెలిపారు. జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. ఫార్మా మరియు కెమికల్ ఎస్ ఈ జెడ్, జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీ, హెటిరో ఎస్ఈ జెడ్, అచ్యుతాపురంలో ఏపీ మల్టీ సెక్టార్ ఎస్ ఈ జెడ్ ఏపిరల్ పార్క్ (బ్రాండిక్స్) ఎస్సి జెడ్ పరవాడలో ఎన్టిపిసి సింహాద్రి పదివేల పైగా రిజిస్ట్రేషన్లు గల ఎమ్మెస్ఎంఇ సెక్టార్, మరో ఐదు ఇండస్ట్రియల్ పార్కులు ఉన్నాయని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలిపారు. ఇవే కాక మరిన్ని పారిశ్రామిక సంస్థలు రానున్నాయని చెప్పారు. జిల్లాలో విస్తారమైన భూమి, అపారమైన మానవ వనరులు ఉన్నాయని, పారిశ్రామిక విద్యార్హతలు గల యువత, కార్మికులు ఎక్కువగా ఉన్నారన్నారు. జిల్లాలో సముద్ర తీరంలో ఆహ్లాదపరిచే ప్రాంతాలు, సహజ సిద్ధమైన కొండకర్ల అవ, వరి చెరుకు పంటలతో పచ్చని పొలాలు, అనకాపల్లి ఉప్మాక చోడవరం నర్సీపట్నం ప్రాంతాలలో దేవాలయాలు ఏటికొప్పాక కొయ్య బొమ్మలు, జిల్లాలో బెల్లం తయారీ మొదలైనవన్నీ పర్యాటకంగా ఆకర్షణ గల ప్రాంతాలని తెలిపారు. అంతేకాకుండా జిల్లాలో అన్ని రకాల పంటలు విస్తారంగా పండుతాయని కూరగాయలు పండ్లు ఉత్పత్తి అవుతాయని చెప్పారు. వీటితో ఎన్నో కుటీర పరిశ్రమలు ఆహార పరిశ్రమలు అభివృద్ధికి అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో నీతి ఆయోగ్ స్పెషల్ సెక్రటరీ అనారాయ్, రాష్ట్ర ప్రణాళిక విభాగం సెక్రటరీ గిరిజా శంకర్ ఇతర కోస్తా జిల్లాల కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో 'వంటావార్పు'




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వంట వార్పు కార్యక్రమం జివిఎంసి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వ ర్యంలో ఉరుకూటి రాజు (ప్రధాన కార్యదర్శి), టి. నూక రాజు, (అధ్యక్షులు), అధ్యక్షత వహించి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులను పర్మిట్ చేస్తూ జీవో ఎం ఎస్ నెంబర్ 114ను జారీచేసింది. దీపావళి కానుక పేరుతో నైనా ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మి నెంట్ చేస్తుందని, లేదా సమాన పనికి సమాన వేతనం అయిన ప్రకటిస్తుందని, ఎదురుచూసిన కార్మికుల ఆశలను అడియాసలు చేసింది. గత ఎన్నికలకు ముందు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ఇచ్చిన హామీని, 2024 ఎన్నికల ముందు అయినా అమలు చేయకుండా గత టిడిపి ప్రభుత్వం లాగే వైసిపి ప్రభుత్వం కూడా ఔట్ సోర్సింగ్ కార్మికులకు శటగోపం పెట్టడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా వంటావార్పు కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించింది.

జివిఎంసి కాంట్రాక్ట్/ఔట్ సోర్సింగ్‌లో, పారిశుద్ధ్యం, నీటి సరఫరా, యుజిడి, వెటర్నరీ, పార్కు, మలేరియా, పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, జివిఎంసి కమిషనర్, అధికారులు పెండింగ్, సమస్యలు పరిష్కరించకపోతే, పర్మి నెంట్ లేదా సమాన పనికి సమాన వేత నం కొసం సీఎం జగన్మోహన్ రెడ్డి సరైన హామీ, నిర్ణయం చేయకపోతే డిసెంబర్ 7, 8,9 తేదీల్లో రాష్ట్ర కేంద్రం విజయవాడలో సామూహిక దీక్షలు నిర్వహించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. ఎక్కడకక్కడ కలిసొచ్చే సంఘాలను కలుపుకొని కార్యక్రమాలను జయప్రదం చేయుటకు, కార్మికుల ఐక్యతతో పెద్ద ఎత్తున పోరాటం చేయుటకు జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్గా సిఐటియు మళ్లీ మరో పోరాటానికి సిద్ధమవుతున్నట్టు తెలియజేశారు. ఈ వంటావారపు కార్యక్రమంలో గొలగాని అప్పారావు, జే.అర్. నాయుడు, ఓమ్మి అప్పారావు, ఎం.వి. ప్రసాద్, ఈశ్వర్ రావు, రత్నం, అనిల్, నక్క నాగరాజు, రాజశేఖర్, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క ఛాన్స్ ఇచ్చినందుకే రాష్ట్రం అధోగతి పాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్‌లో పగలు తప్ప ప్రగతి లేదని తెలంగాణ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ వంటి వారు చేసిన వ్యాఖ్యలు అక్షర సత్యం, ఇప్పుడే కాదు రాబోయే రోజుల్లో కూడా మన రాష్ట్రం అధోగతి పాలవడం తప్ప, మనుషులు బ్రతకడానికి భయపడే రోజులు వస్తాయని జగన్ రెడ్డి మరోసారి అధికారంలోకి వస్తే ఫ్యాక్షనిస్టులు, రౌడీలు, గుండాలు, రాక్షస ప్రవృత్తి కలిగిన వారు చట్టాలను లెక్కచేయకుండా ఊళ్ళపై పడి దోచుకుంటారని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు జగన్ రెడ్డి ప్రభుత్వం పై ఘాటుగా విమర్శలు చేశారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా అమరావతి రైతులు చేస్తున్న ఉద్యమాన్ని లెక్కచేయలేని ప్రభుత్వం మరొకసారి అధికారంలోకి వస్తే 29 ఎకరాలు ఇచ్చిన రైతులకు ఆత్మహత్యలే గతని, జీతాలు రాని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షన్ దారులు ఆకలి చావులు తప్పవని, ప్రజలు ఇళ్ల,ఆస్తులు, మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోతుందని, కేసులు పెట్టడానికి వచ్చే బాధితులను మక్కలు ఇరగదీసే పోలీసులు, తిరిగి బాధితులపైనే అక్రమ

కేసులు, ఇటువంటి పరిస్థితులు వచ్చే వైసీపీ ప్రభుత్వంలో అనుభవించే పరిస్థితులు వస్తాయని వెంకటరావు పేర్కొన్నారు. ఇప్పటికే జగన్ రెడ్డి ప్రభుత్వం సుమారు 11 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి, అప్పుల దొరక్క ప్రభుత్వ భూములను తాకట్టుపెట్టి, బ్యాంకుల నుండి అప్పులు తెచ్చుకొని, అప్పులకు వడ్డీలు చెల్లించలేని పరిస్థితి వస్తుందని, అప్పులు ఊబిలోకి రాష్ట్రాన్ని నెట్టి, రాష్ట్రానికి అప్పులు ఇచ్చేవారు ఉండరని, వచ్చే రాబడికి వడ్డీలకు చాలవని వెంకటరావు అన్నారు. ఇప్పటికే కరెంటు కొనుగోలులో అవినీతికి పాల్పడి, డిస్కాంలకు బకాయిలు పెరిగిపోయి వాటికి చెల్లించడం కోసం కరెంటు వినియోగదారులపై 70 వేల కోట్లు వసూలు కోసం 9 సార్లు కరెంటు చార్జీలు పెంచి సామాన్య మధ్య తరగతి ప్రజలకు నడ్డి విరిచారని, ప్రాజెక్టుల గేట్లు కూడా గ్రీసు లేక నీళ్లు వచ్చే పరిస్థితి ఉండదని, రాష్ట్రమంతా కరువుతో అల్లాడిపోతుంటే, రోము నగరం తగలబడుతుంటే చక్రవర్తి ఫిడేలు వాయించుకున్నట్లు జగన్ రెడ్డి తీరు ఉందని, సామాజిక సాధికారిక యాత్రలు కాదని, మంత్రులు విహారయాత్ర చేస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ చంద్రబాబు నాయుడుని, ప్రతిపక్షాలను తిట్టడానికే సమయం అంతా వృధా చేస్తున్నారు తప్ప రైతాంగం నష్టపోయిన పొలాలను చూడడానికి కరువుతో అల్లాడుతున్న రైతులు కష్టాలు చూడడానికి సమయం కేటాయించ లేకపోతున్నారని అన్నారు. ఇటువంటి ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఎన్నుకుంటే రాష్ట్రం సర్వనాశనం అవుతుందని, ఇప్పటికే రాష్ట్రం అభివృద్ధిలో 20 ఏళ్లు వెనక్కి వెళ్ళిపోయిందని ఈ రాష్ట్రానికి దార్శినికుడు, అభివృద్ధి ప్రదాత సంపద సృష్టికర్త, అభివృద్ధికి చంద్రబాబు నాయుడు మారుపేరని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓట్లు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని వెంకటరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో కాంద్రేగుల సత్యనారాయణ సాలాపు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కళాంజియం డే వేడుకలు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ధాన్ ఫౌండేషన్‌చే ఏర్పాటు చేయబడిన కళాంజియం పొదుపు సంఘాల శాంతి నగర్ కళాంజియం సమాఖ్యాలో కలంజియం డే దినోత్సవం వేడుకలు నగరంలో 46, 47 వార్డు పరిధిలో ఉన్న కస్తూరి నగర్, శ్రీనివాస నగర్, దుర్గా నగర్, ఇందిరా నగర్ 2, 5లో జరిగింది. పొదుపు సంఘాలు ప్రారంభించి 22 సంవత్సరాలు అయ్యింది. సమాఖ్య పరిధిలో ఉన్న క్లస్టర్లో పొదుపు సంఘాల మహిళలు వారి కంటే పేదవారు అయిన కుటుంబాలకు 650 కేజీల బియ్యం, 15 బెడ్‌షీట్స్ వివేకానంద అనాథ శరణాలయానికి అందజేశారు. పొదుపు సంఘాల ద్వారా తాము పొందిన లబ్దిని తిరిగి సమాజానికి మిగిలిన వారికి సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించారు.

సభ్యులందరూ జ్యోతి వెలిగించి నాయకులుగా సభ్యులుగా ఉండవలసిన ప్రవర్తన నియమావాలని చదివి ప్రతిజ్ఞ చేశారు. సంఘాలలో చేరకుండా మిగిలిపోయిన పేదవారిని సంఘాలలో చేర్పించారు. విభిన్న ప్రతిభావంతులతో సంఘాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పృథ్వి, మురళి, క్లస్టర్ నాయకులు వెంకటరత్నం, సత్యవతి, వెంకట రత్నం, కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచ మత్స్య కార దినోత్సవం



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని ఈరోజు నక్కపల్లి మండలం, రాజయ్యపేట గ్రామం సముద్ర తీరం లో హెటిరో డ్రగ్స్ యాజమాన్యంకి పూర్తి గా అనుమతులు లేకుండా అక్రమంగా వేస్తున్న పైపులైనును వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు. హెటిరో డ్రగ్స్ యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం అండదండలతో జిల్లా అధికారులు పై తీవ్రంగా వత్తిడి చేసి చట్టాలను ఉల్లంఘించి పెద్ద ఎత్తున పోలీసులను మోహరించి అక్రమంగా పైపులైను వేస్తున్నారు. దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము భవిష్యత్తులో మత్స్యకారులు ప్రపంచ మత్స్యకార దినోత్సవాలు జరుపుకునే అవకాశం లేకుండా సముద్రాన్ని కలుషితం చేసి మత్స్యకారులకు ఉపాధి లేకుండా చేసి సముద్రతీరాన్ని డంపింగ్ యార్డ్‌గా మార్చి తీవ్రంగా నష్టం కలిగిస్తున్నారు. దీనికి వ్యతిరేకంగా అందర్నీ కలుపుకొని న్యాయ పోరాటం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, నాయకులు ఎం.మహేష్ బాబు, జీ.సోమేశ్వరరావు, బి.నూకరాజు, సి.హెచ్. సోమేష్, బి.శ్రీను, కె.కాశీ, వి. అప్పారావు, ఎం.కాశిరావు, డి.వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తనిఖీలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మంగళవారం డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారి అధ్యక్షతన ART, సరోగసి బృందంతో కలిసి కుటుంబ్ ఐవిఎఫ్ కేంద్రం (ART లెవెల్-2, ART బ్యాంక్ మరియు సరోగసి), అక్షయ హాస్పిటల్ (ART లెవెల్-2, ART బ్యాంక్ మరియు సరోగసి) మరియు శిశు ఐవిఎఫ్ కేంద్రం (ART లెవెల్-2, ART బ్యాంక్) లను తనిఖీ చేసారు. ఈ తనిఖీ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, డా.పి.జగదీశ్వర రావు వారు సదరు కేంద్రముల వారికి పలు సూచనలు చేసారు. ఆపరేషన్ థియేటర్, వార్డ్, స్కానింగ్ మెషిన్ తనిఖీ చేసారు. ఈ పై ఆసుపత్రులు ART కేంద్రముల నిర్వహణకు అనుమతులు కలవో లేవో అని డాక్టర్స్, స్టాఫ్ యొక్క విద్యార్హతలు, ల్యాబ్ పరికరములు పరిశీలించి తగు సలహాలు ఇచ్చారు. ఈ కేంద్రములలో పేదవారికి కూడా ఫీజు తగ్గించి తీసుకోవాలని కోరారు.



ఈ తనిఖీ బృందంలో డా.గీతా వందన, గైనకాలజిస్ట్, VGH, డా.శోభశ్రీ, ఆంధ్ర యూనివర్సిటీ, శ్రీమతి ఎల్.వి.రమణి, NGO, గాయత్రి వెల్ఫేర్, డా.బి.ఉమావతి, విమెన్ హెల్త్ అధికారి, బి.నాగేశ్వర రావు, డెమో, కె.శివాజీ, మానిటరింగ్ కన్సల్టెంట్ మొదలగు సభ్యులు పాల్గొన్నారు.

# న్యాయం గెలిచింది : చంద్రబాబుకు బెయిల్ వచ్చింది

**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** స్కిల్ స్కాం కేసులో తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడుకు మంజూరు కావడం సంతోషకరమని ఆ పార్టీ పాడేరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ గిడ్డి ఈశ్వరి అన్నారు. ఆధారాలు లేని కేసులో ఆయనను ఈ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసిన విషయం తెలిసిందే అన్నారు.

సుమారు 50 రోజులకు పైగా కారాగారంలో ఉంచి ఇబ్బంది పెట్టినప్పటికీ మధ్యంతర బెయిల్ పై ఉన్న ఆయనకు హైకోర్టు లో రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడం శుభ పరిణామం అన్నారు. చంద్రబాబు తరఫు లాయర్‌ల వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం తాజాగా బెయిల్ మంజూరు చేయడం ధర్మానికి, న్యాయానికి దక్కిన తీర్పుగా ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు.

# తూర్పు కోస్ట్ గార్డ్ రీజియన్ వద్ద గార్డ్ మార్పు



**చెన్నై:** చెన్నైలోని కోస్ట్ గార్డ్ ఎయిర్ స్టేషన్‌లో 21 నవంబర్ 2023న జరిగిన ఉత్సవ పరేడ్‌లో ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆనంద్ ప్రకాష్ బడోలా, PTM, TM నుండి కోస్ట్ గార్డ్ రీజియన్ (తూర్పు) సారథ్యాన్ని ఇన్‌స్పెక్టర్ జనరల్ డోనీ మైఖేల్, TM (గ్యాలంట్రీ) స్వీకరించారు. IG AP బడోలా, PTM, TM, IG AP బడోలా, చెన్నైలో విజయవంతమైన మరియు సంఘటనాత్మకమైన రెండున్నర సంవత్సరాల పని తర్వాత Dy డైరెక్టర్ జనరల్ (విధానం మరియు ప్రణాళికలు)గా న్యూ ఢిల్లీలోని కోస్ట్ గార్డ్ ప్రధాన కార్యాలయానికి శాశ్వత బదిలీపై కొనసాగుతున్నారు. కోస్ట్ గార్డ్ రీజియన్ (తూర్పు) కొత్త ఆస్తులు, అవస్థాపన అభివృద్ధి మరియు లెక్కలేనన్ని ప్రాణాలను రక్షించే కార్యకలాపాలతో అతని కాలంలో భారీ విస్తరణను చూసింది.

కొత్త రీజినల్ కమాండర్, ఇన్‌స్పెక్టర్ జనరల్ డోనీ మైఖేల్, TM (గ్యాలంట్రీ) చెన్నైలోని లయోలా కళాశాలలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తర్వాత 06 జూలై 90న ఇండియన్ కోస్ట్ గార్డ్‌లో చేరారు. అతను ఇండియన్ నేవల్ అకాడమీలో అకడమిక్ ఎక్సలెన్స్ కోసం అనేక అవార్డులను గెలుచుకున్నాడు మరియు ND స్కూల్ కొచ్చి నుండి నావిగేషన్ మరియు డైరెక్షన్‌లో తన స్పెషలిస్ట్ కోర్సును పూర్తి చేశాడు. అతని ఇతర అర్హతలలో వరల్డ్ మారిటైమ్ యూనివర్శిటీ, స్వీడన్ నుండి మారిటైమ్ అఫైర్స్‌లో మాస్టర్స్, SAA, సింగపూర్ నుండి సెర్చ్ అండ్ రెస్క్యూ కోర్స్ మరియు అతను ముంబైలోని నరోత్తమ్ మొరార్జీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ షిప్పింగ్‌లో సహచరుడు. చట్ట అమలు కోసం విస్తారమైన సముద్ర రంగంలో తన వృత్తిపరమైన నైపుణ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవడానికి, అతను 2011లో ఢిల్లీ విశ్వవిద్యాలయం నుండి LLB డిగ్రీని పొందడం ద్వారా తన న్యాయ విద్యను పూర్తి చేశాడు. అతను వివిధ CG సంబంధిత వ్యాజ్యాల విషయాలలో చురుకుగా పాల్గొన్నాడు మరియు న్యాయస్థానాలలో భారత ప్రభుత్వ ప్రయోజనాలను సమర్థించాడు. /మధ్యవర్తిత్వం మరియు సముద్ర శోధన మరియు రెస్క్యూ, పర్యావరణ పరిరక్షణ, ఫిషరీస్ మరియు చట్ట అమలుకు సంబంధించిన జాతీయ స్థాయి విధానాల సమస్యలు. అతను వివిధ జాతీయ మరియు అంతర్జాతీయ సమావేశాలలో పర్యావరణ పరిరక్షణ విషయాలపై పత్రాలను సమర్పించాడు మరియు సముద్ర విషయాల కోసం UN యొక్క ప్రత్యేక అవయవమైన లండన్‌లోని ఇంటర్నేషనల్ మారిటైమ్ ఆర్గనైజేషన్‌కు భారతీయ ప్రతినిధి బృందంలో భాగమయ్యాడు. సెప్టెంబరు 2012లో ముంబై సమీపంలో కాలిపోతున్న వ్యాపారి నౌకను రక్షించినందుకు నాయకత్వ పాత్ర యొక్క ధైర్య ప్రదర్శనకు అతనికి కోస్ట్ గార్డ్ గ్యాలంట్రీ మెడల్ లభించింది. ఈ అధికారి ఇన్‌షోర్ పెట్రోలింగ్ వెసెల్ అహల్యాబాయి మరియు ఫాస్ట్ పెట్రోలింగ్ నౌక సావిత్రిబాయి పూలే యొక్క కమాండ్‌ని కలిగి ఉన్నారు, ఇది దేశీయంగా నిర్మించిన మొట్టమొదటిది. సముద్రప్రహరి అనే పేరుతో ఉన్న నియంత్రణ నౌక మరియు అధునాతన ఆఫ్‌షోర్ పెట్రోలింగ్ వెసెల్ ICGSarang.

జూలై 2019లో నెదర్లాండ్స్‌లోని హేగ్‌లోని పర్మనెంట్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్‌లో ఇటాలియన్ మెరైన్స్-ఎన్రికా లెక్సీ షూటింగ్ ఘటనకు సంబంధించిన ఆర్బిట్రేషన్ ప్రొసీడింగ్స్ లో భారత ప్రభుత్వ ప్రయోజనాలను పరిరక్షించడానికి న్యాయ బృందానికి సహాయం చేయడానికి మరియు సలహా ఇవ్వడానికి అధికారి భారత ప్రతినిధి బృందంలో భాగమయ్యారు. 06 డిసెంబర్ 2019న ఇన్‌స్పెక్టర్ జనరల్ స్థాయికి పదోన్నతి పొందిన తర్వాత, ఫ్లాగ్ ఆఫీసర్ న్యూ ఢిల్లీలోని కోస్ట్ గార్డ్ హెడ్‌క్వార్టర్స్‌లో డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మరియు డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (కోస్ట్ గార్డ్ ఆఫీసర్స్ సెలక్షన్ బోర్డ్) బాధ్యతలను భుజాన కెత్తుకున్నారు.

# ఎడ్యుకేషనల్ మేనేజ్‌మెంట్ అండ్ లీడర్‌షిప్ పుస్తకావిష్కరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యవిభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజు రచించిన ఎడ్యుకేషనల్ మేనేజ్‌మెంట్ అండ్ లీడర్‌షిప్ పుస్తకాన్ని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మంగళవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత ఆచార్య టి.షారోన్ రాజును వీసీ ప్రసాద రెడ్డి అభినందించారు. విద్యార్థులకు ఉపయుక్తంగా విభిన్న అంశాలపై కాలానుగుణంగా పుస్తక రచన చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహా రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఓఎస్‌డి ఆచార్య వి.కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత ఆచార్య టి.షారోన్ రాజు మాట్లాడుతూ పుస్తకంలో హిస్టారికల్ డెవలప్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ మేనేజ్‌మెంట్, గ్లోబల్ ట్రెండ్స్ ఇన్ ఎడ్యుకేషనల్ మేనేజ్‌మెంట్, లీడర్‌షిప్ ఇన్ ఎడ్యుకేషన్, థియరీస్ ఆఫ్ లీడర్‌షిప్, డిఫెన్స్ లీడర్‌షిప్ అండ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్ అంశాలపై విపులంగా వివరించడం జరిగిందన్నారు. నాయకత్వం ప్రాముఖ్యత, ప్రాధాన్యత, నాయకత్వ లక్షణాలు, నాయకత్వం పెంపొందించుకోవడం తదితర అంశాలను పుస్తకంగా విభిన్న ఉదాహరణలతో వివరించామన్నారు. విద్యార్థులను భవిష్యత్ నాయకులుగా తీర్చిదిద్దడానికి ఈ పుస్తకం ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు.




# శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానముకు చేరుకున్న అయోధ్య అక్షింతలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెం శ్రీ గౌరీ పంచాయతన దేవాలయం ఆలయ మండపంలో మంగళవారం అయోధ్య రామ జన్మభూమి నందు రామ స్పర్శ చేసిన అయోధ్య నుండి పవిత్రమైన అక్షింతలు ట్రైన్ ద్వారా అనకాపల్లి శ్రీ గౌరీ పరమేశ్వర సన్నిధికి చేరుకున్నాయి. ఈ పవిత్రమైన అక్షింతలకు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ అక్షింతలను ప్రతి మండలానికి, ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి అందజేయడం జరుగుతుంది అని కార్యక్రమ నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బంకుపల్లి సత్తిబాబు, దేవాలయం ప్రధాన అర్చకులు గోపాలకృష్ణ శర్మ, సూర్యనారాయణశాస్త్రి, ఆలయ కార్యదర్శి బుద్ధ రమణాజీ, కోశాధికారి కర్రీ శివసూరినారాయణ, పెంటకోట ఉమామహేశ్వరరావు, ఆలయ మాజీ అధ్యక్షులు కర్రీ సన్యాసినాయుడు, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి బుద్ధ సీతారాం, బజరంగ్‌దళ్ అనిల్ కుమార్, ఆడారి రాజు, విల్లూరి శ్రీను, శ్రీ గౌరీ గీత మహిళా మండలి సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు పద్మనాభం మండల స్థాయి "జగనన్నకు చెబుదాం" కార్యక్రమం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బుధవారం (తేది.22.11.2023) పద్మనాభం మండలంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా॥ఎ.మల్లికార్జున ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుండి పద్మనాభం మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమం పద్మనాభం ఎంపీడీఓ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్నట్లు తెలియజేసారు. ప్రతి సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నారు.

ఈ కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మండల స్థాయిలో నిర్వహించేందుకు ఏర్పాటు చేసిందని చెప్పారు. దీనిలో భాగంగా ఈరోజు ఉదయం 10 గంటల నుండి పద్మనాభం ఎంపీడీఓ కార్యాలయం వద్ద 'జగనన్నకు చెబుదాం' జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా HODలు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది తప్పకుండా హాజరు కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని పద్మనాభంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని తమ సమస్యలు అధికారులకు తెలియజేసి, పరిష్కరించుకోవాలని కోరారు.

# అంతర్గత అనుసంధాన రోడ్లను పరిశీలించిన జివిఎంసి కమిషనర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 2వ జోన్ పరిధిలోని బీచ్ రోడ్ల నుండి మారికవలస హైవే రోడ్ల వరకు ఉన్న అంతర్గత అనుసంధాన రోడ్లను జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ మంగళవారం జివిఎంసి ప్రధాన ఇంజనీర్ పి.రవికృష్ణ రాజు, విఎంఆర్ డిఎ పర్యవేక్షక ఇంజనీర్ బలరామరాజులతో కలసి పరిశీలించారు.

ఈ పరిశీలనలో భాగంగా కమీషనర్ మాట్లాడుతూ, జివిఎంసి జోన్-2 పరిధిలో బీచ్ రోడ్ల నుండి హైవే రోడ్లకు అంతర్గత అనుసంధాన ప్రాంతాలలో వాహనాల రాకపోకలకు, ప్రజలు సంచరించుటకు అంతరాయం లేకుండా అనుసంధాన రోడ్లను అభివృద్ధి చేయు ప్రతిపాదనలలో భాగంలో రాజీవ్ నగర్, గొల్లల ఎండాడ, ఎండాడ, గీతం కాలేజీ, ఋషికొండ, స్వర్ణ భారతి నగర్, పనోరమ హిల్స్, ఐ.టి. సెజ్, విజ్ఞాన కాలేజీ, బావికొండ, హరిత అపార్ట్మెంట్స్, మిథిలాపురి కాలనీ రోడ్డు కొమ్మాది మీదుగా మారికవలస నుండి తిమ్మాపురం ప్రాంతాల్లోని అంతర్గత అనుసంధాన రోడ్లను పరిశీలిస్తూ ఆయా రోడ్లు మరమ్మతులు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, మొదలైనవి కమీషనర్ పరిశీ లించడమైనదన్నారు. పలు చోట్ల అను సంధాన రోడ్లను వేయవలసి వుందని, కొన్ని రోడ్లను మరమ్మత్తులు చేయవలసి ఉందని అన్నారు. ఈ పరిశీలలో గొల్లల ఎండాడ రాజీవ్ నగర్ వద్ద రోడ్డుపై వ్యర్దాలు అధికంగా వున్నందున పారిశుద్ధ్యం సరిగా నిర్వహించడం లేదని, వెంటనే పారిశుద్ధ కార్మికులుచే ఆ ప్రాంతాలను పరిశుభ్రపరచాలని జోనల్ కమీషనర్ కె.కనకమహాలక్ష్మిని కమీషనర్ ఆదేశించారు.

ఈ పరిశీలనా కార్యక్రమంలో ప్రధాన ఇంజనీర్ పి.రవికృష్ణ రాజు, విఎంఆర్ డిఎ పర్యవేక్షక ఇంజనీర్ బలరామరాజు, జివిఎంసి పర్యవేక్షక ఇంజనీర్ శాంసన్ రాజు తదితరులు పాల్గొన్నారు.













VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Pardwada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676